కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 07 ఫిబ్రవరి 2024 12పేజీలు

## మానకొండూరులో ఎలుగుబంటి హల్ చల్

సూర్య - మానకొండూర్



(వివరాలు 2లో)




## ఈనెల 10 నుండి

# బండి సంజయ్ పాదయాత్ర

- విజయ సంకల్ప యాత్రగా నామకరణం
- ఎన్నికలు జరిగే వరకు కొనసాగించాలని నిర్ణయం
- కొండగట్టు వద్ద పూజ చేసి మేడిపల్లి నుండి యాత్ర ప్రారంభం
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో యాత్ర

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

## రాష్ట్ర పండుగగా మహా శివరాత్రి జాతర

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా భక్తులకు మెరుగైన సౌకర్యాలు
- పారిశుద్ధ్యం తాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ
- సమన్వయంతో అధికారులు జాతర విజయవంతం చేయాలి
- తిరుమల తరహాలో బ్రేక్ దర్శనాలు

సూర్య వేములవాడ



రాష్ట్ర పండుగగా మహా శివరాత్రి జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రభుత్వ విప్ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహా శివరాత్రి జాతర ఏర్పాట్లపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఓపెన్ స్లాబ్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన మహా శివరాత్రి సమన్వయ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన (మిగతా 2లో)



## హస్తం గూటికి పెద్దపల్లి ఎంపీ..

- పెద్దపెల్లి ఎంపీ టికెట్ హామీతో కాంగ్రెస్ లోకి...
- పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ కు బిగ్ షాక్..




సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సమక్షంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో (మిగతా 2లో)



# ఈనెల 10 నుండి బండి సంజయ్ యాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 10 నుండి మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ప్రజాహితమే లక్ష్యంగా.... కేంద్ర అభివృద్ధి పథకాలను జనంలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా.... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై తిరిగి కాషాయ జెండా ఎగరేయడమే అంతిమంగా ఈ యాత్ర కొనసాగనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలను, వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి కేంద్రం నుండి బండి సంజయ్ తన యాత్రను ప్రారంభించనున్నారు ఈ యాత్ర తొలివిడతలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో చేపట్టనున్నారు. సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లిలో తొలివిడత ముగింపు సభను నిర్వహించనున్నారు. తొలిదశలో మొత్తం 119 కి.మీల మేరకు యాత్ర చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో యాత్ర చేయడంతోపాటు అధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాల, పట్టణాల అభివృద్ధికి వెచ్చించిన నిధులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు. మరోవైపు యాత్ర సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల మీదుగా యాత్ర చేసేలా రూట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు బండి సంజయ్ యాత్రను కొనసాగించేలా బీజేపీ నేతలు షెడ్యూల్ ను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు.

**తొలిరోజు సాగేదిలా**

తొలిరోజు కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభమవుతుంది. అనంతరం కొండాపూర్, రంగాపూర్, భీమారం, మన్నేగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ వరకు యాత్ర చేస్తారు. యాత్రలో భాగంగా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లే క్రమంలో వాహనంపై వెళతారు. గ్రామాల్లో మాత్రం పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమవుతారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 3 రోజుల చొప్పున యాత్ర చేసేలా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. కరీంనగర్ లోని పద్మశాలి సంఘం భవన్ లో యాత్ర ఏర్పాట్లపై బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణతోపాటు పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుసహా ఆయా జిల్లాల నుండి యాత్రకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ొా%.ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయని, అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టే యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర చేసిన ప్రతి చోటు బీజేపీ బలపడిందని, ఓటింగ్ శాతం కూడా పెరిగిందని బండి సంజయ్ చెప్పారు. తాజాగా చేపట్టే యాత్రతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ రూపు రేఖలే మారిపోతాయని, రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్టంలో 11 ఎంపీ స్థానాలు బీజేపీ గెలుచుకోవడం తథ్యమని జాతీయ మీడియా, సర్వే సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

# రాష్ట్ర పండుగగా మహా శివరాత్రి జాతర

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ మహాశివరాత్రి సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విశిష్టత, ప్రాధాన్యత పెరగడం వల్ల ఆలయంకు వచ్చే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోందన్నారు. మహాశివ రాత్రి జాతరను రాష్ట్ర పండుగగా భావించి, భక్తులు సులభంగా, వేగంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహాశివరాత్రి జాతర ను రాష్ట్ర పండుగగా భావించి ఏర్పాట్లు చేయాలి. జాతర విజయవంతంకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తీభావం ఉట్టిపడేలా మహా శివరాత్రికి న్యూ గ్రాండ్ లుక్ తలపించేలా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. శివ స్వాములు, పుర ప్రముఖులు, పాత్రికేయులకు సులభ దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. దర్శన సమయం కూడా అరగంట అదనంగా పెంచాలన్నారు. పుర ప్రముఖులకు గతంలో మాదిరి బ్యాడ్జీలు అందజేసి, సులభ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూ లైన్ ల సిస్టం ఉన్న దృష్ట్యా విఐపిల కోసం మూడో క్యూ లైన్ శివరాత్రిలోగా ఏర్పాటు చేయాలని చెప్పారు. బద్ది పోచమ్మ వద్ద కూడా భక్తులకు త్రాగునీరు, కూర్చునేందుకు కుర్చీలను, పందిల్ల సౌకర్యం కల్పించాలని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక బస్సులను పెంచి నడిపించాలన్నారు. భక్తులకు బస్ స్టాండ్ లో మూత్రశాలలు, త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. కంట్రోల్ రూమ్ ల వద్ద ప్రజా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి మైకు ద్వారాభక్తులకు తెలియజేసే సౌకర్యం కల్పించాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణజిల్లా కలెక్టర్ సూచించినట్లు గతంలో జోన్ ల స్థానంలో మానిటరింగ్ పెంచేందుకు పిన్ పాయింట్ లొకేషన్ లుగా విభజించి ప్రతీ పాయింట్ లో ఒకపారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలన్నారు ఒక యూనిట్ చొప్పున తీసుకొనిదానికి ఒక ఇంచార్జి నియమించి దాని నిర్వహణపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. నిఘా నేత్రాలతో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సీసీ కెమెరాలను పెట్టాలన్నారు. భక్తులకు సరిపడా సురక్షిత త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. భక్తులకు క్యూ లైన్ లో మంచి నీరు సరఫరాచేయాలన్నారు. చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు గావారితో చర్చించాలన్నారు. జాతర విజయ వంతంకు సంబంధిత ప్రభుత్వ శాఖలఅధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాధారణ భక్తులకుదర్శన ఇబ్బందులు దూరం చేసేందుకు తిరుమల తరహాలో విఐపి బ్రేక్ దర్శనంచేయాలన్నారు. ఉదయం,సాయంత్రం గంట చొప్పున బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయాలని, విఐపి బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, దీనిసాధ్యాసాధ్యాలపై క్షేత్ర అధ్యయనం చేయాలన్నారు. వీలైతే శివరాత్రి జాతరలోగానే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలి**

**- అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్**

మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతోసౌకర్యాలు కల్పించాలని ఛైర్మన్, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. భక్తులు స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు. వేముల వాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా, వేములవాడను కనెక్ట్ చేసే అన్ని అప్రోచ్‌రోడ్లను , పట్టణ అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులను నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగాబస్ లు సిద్ధం చేయాలని ఆర్ టీ సీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్‌టీ సీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, దానికిఒక అధికారిని నియమించాలని వేములవాడ డీఎంను ఆదేశించారు. ఆలయ వసతి గదుల్లోఏమైనా ఇబ్బందులు ఉంటే ఇప్పుడే పరిష్కరించాలని ఈఓ కృష్ణ ప్రసాద్ కుసూచించారు. వేములవాడ మున్సిపల్, ఆలయ అధికారులు సంయుక్తంగా పారిశుధ్యపనులు చేయించాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 'మేఐ హెల్ప్ యూ' కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దానిలో పనిచేసే సిబ్బంది వద్దఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలనితెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని, వారికి శిక్షణ కూడా ఇవ్వాలని ఆదేశించారు. జాతర విధుల్లోపాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని, ఏఏ అధికారి, సిబ్బంది ఇక్కడికి వస్తారు, వారి ఫోన్ నంబర్, వారికి కేటాయించే బాధ్యతల వివరాలు తమకు సమర్పించాలని తెలిపారు. జాతర సందర్భంగా ఆ అధికారి అందుబాటులో లేరనే సమాధానం రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. శాశ్వత పద్దతిలో ఆధునిక టాయిలెట్‌లు నిర్మించాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఆలయం, ఆవరణలోని నీటి టాంక్ లను ప్రతి ఐదు రోజులకు ఒక్కసారిశుభ్రం చేయించాలని పేర్కొన్నారు. ఆలయం లోని క్యూల వద్ద, జాతర గ్రౌండ్,పార్కింగ్ స్థలాల వద్ద తాగు నీటి, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశం చారు. భక్తులకు నిత్య అన్నదానం కల్పించే విషయం పరిశీలించాలని, దేవాదాయ శాఖ ఉన్నత అధికారులను సంప్రదించాలని సూచించారు. జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందు బాటులో పెట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. బద్ది పోచమ్మ ఆలయానికి బోనాలతో వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు స్వామి వారిదర్శనం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, భక్తులకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండఅరుణ, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఐపిఎస్ అధికారి రాహుల్ రెడ్డి, ఆలయఈఓ కృష్ణ ప్రసాద్, వేములవాడ ఆర్డీఓ మధు సూదన్ , డీఎస్పీ నాగేంద్ర చారి, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరులో ఎలుగుబంటి హల్ చల్

**- భయాందోళనలో గ్రామస్తులు**

**- హుటాహుటిన చేరుకున్న ఫారెస్ట్, పోలీస్ అధికారులు**

**- 8 గంటల పాటు కొనసాగిన ఉత్కంఠత**

**- ఎలుగుబంటికి మత్తుమందు ఇచ్చి పట్టుకున్న తరలించిన అధికారులు**

**సూర్య - మానకొండూర్**



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కేంద్రంలోని చెరువు వద్ద ఎలుగుబంటి చెట్టు పైకి ఎక్కి కూర్చుండడంతో స్థానికులు భయాందోళన గురయ్యారు. తెల్లవారుజామున మానకొండూర్ ఇళ్లలోకి వస్తున్న భలుకాన్ని చూసిన కుక్కలు భల్లూకాన్ని తరమడంతో సమీపంలో ఉన్న చెట్టుపైకి ఎక్కింది. ఇది గమనించిన స్థానికులు అటు పోలీసులతో పాటు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో జిల్లా అటవీశాఖ అధికారి బాలామణి మానకొండూరు, సిఐ రాజ్ కుమార్, ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. ఎలుగుబంటి చెట్టుపై కూర్చోవడంతో దాన్ని చూసేందుకు స్థానికులుపెద్దసంఖ్యలో గుమ్మిగూడారు. దీనితో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా,ఎలుగుబంటి కిందికి దిగకుండా ఉండేందుకు పోలీసులు పహారా కాశారు. అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని ఎలుగుబంటిని పట్టుకునే విధంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. వరంగల్ నుండి మానకొండూరుకు చేరుకున్న మత్తుమందు వైద్యులు ప్రవీణ్ కుమార్ ఎలుగుబంటి కి మత్తుమందు ఇచ్చే క్రమంలో ఎలుగుబంటి కూర్చున్న చెట్టుకొమ్మ విరిగిపోవడంతో భయానికి గురైన ఎలుగుబంటి ఒక్కసారిగా కిందికి దూకి పక్కనున్న చెరువు పొదల్లోకి వెళ్లిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు రెండు గంటలపాటు వెతుకులాడగా బల్లుకం కనిపించింది. వెంటనే అప్రమత్తమైన డాక్టర్ ప్రవీణ్ కుమార్ తుపాకీ సాయంతో ఎలుగుబంటి కి మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. దీంతో కొంత దూరం పరిగెత్తిన ఎలుగుబంటి పొలంలో స్పృహ కోల్పోయి పడిపోయింది. వెంటనే అటవీ శాఖ అధికారులు ఎలుగుబంటిని బంధించి వన్యప్రాణుల సంరక్షణ వాహనంలోకి ఎక్కించారు. జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి మాట్లాడుతూ ఎలుగుబంటి కి ఎలాంటి హాని జరగలేదని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎలుగుబంటిని అటవీ ప్రాంతంలో వదిలేస్తామని తెలిపారు. అటవీ శాఖ అధికారులు రాజేశ్వర్ రావు, సౌమ్య, సరిత, నాజిమోద్దీన్, పాల్గొన్నారు...

# హస్తం గూటికి పెద్దపల్లి ఎంపీ

*(మొదటి పేజీ తరువాయి)*

బిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామ నుకున్న నేపథ్యంలో పార్టీకి చెందిన ఎంపీ కారు దిగి హస్త గూటికి చేరడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి ఎంపీ టికెట్ వెంకటేష్ నేతకు కేటాయించారని జోరుగా ప్రచారం జరుగుతుం డగా ఆ నేపథ్యంలోని ఎంపీ పార్టీని వీడినట్లు తెలుస్తుంది. అయితే హస్తం పార్టీ నుండి పెద్దపల్లి ఎంపి టికెట్ కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారనీ చర్చ జోరందుకుంది. బోర్లకుంట వెంకటేశ్ నేత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ చేతిలో ఓటమి పాలయ్యాడు. అనంతరం 2019లో పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోకసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎంపీగా గెలిచాడు. ఇటీవల ఎర్రవెల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కూడా వెంకటేష్ నేత పాల్గొన్నారు. అనూహ్యంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మరికొంతమంది బిఆర్ఎస్ నేతలు కూడా హస్తం గూటికి చేరడానికి పావులు కదుపుతు న్నట్లు సమాచారం..

**కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో సైతం మెజారిటీ సీట్లను సాధించాలని లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలపై దృష్టి సారించింది. బిఆర్ఎస్, బిజెపి పార్టీలోని అసంతృప్తి నేతలు, ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ లోకి ఆకర్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి విజయం సాధిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి చాపకింద నీరుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు ఉన్న వారిని తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు మున్సిపాలిటీలు, సహకార సంఘాల చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టి కాంగ్రెస్ పార్టీ తమ ఖాతాలో వేసుకుంది. ఏది ఏమైనప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ సీట్లను ప్రజలు కట్టబెడతారు అన్నది ఇప్పుడు సర్వత్ర ఉత్కంఠగా మారింది.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ను సద్వినియోగం చేసుకోవాలి

**- డిజిటల్ సేవా కేంద్రాల ద్వారా పేరు నమోదు చేసుకోవాలి - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ తెలిపారు. మంగళవారం జిల్లా బేసి అభి వృద్ధి అధికారి కార్యాలయంలో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గోల్డ్ స్మిత్, చాకలి, మంగలి, వడ్డెర, కుల సంఘాల అధ్యక్షులతో పీఎం విశ్వకర్మ పథకంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి అభివృద్ధి అధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎం ఓ ఎం ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డిఈ, డి ఎఫ్ ఎస్, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం వచ్చే 5 సంవత్సరాలు(2023-24 నుండి 2027-28) వరకు అమలులో ఉంటుందన్నారు. స్వయం



ఉపాధిగా తమ తమ గుత్తిలో చేతి పనిముట్లను ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు, ఇనుప పనిముట్లను చేసే కమ్మరి, కంసలి వారు, చర్మకార వృత్తి లోని మోదీలు వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమ్మతులు చేసేవారు, బీట కమ్మరి బంగారు వెండి తయారు చేసే అవసలి వారు, కుండలు తయారు చేసే కుమ్మరి, బుట్టలు అల్లే మేదరి, ఇంటి నిర్మాణం పనుల్లో ఉండే ఉప్పరి, పారలు తట్టలు తయారు చేసేవారు, బొమ్మలు చేసే వారు, చాకలి, మంగలి, పూలల్లే వారు దర్జీ ఇంకా చేపలు పట్టే బెస్తవారు ఇలా మొత్తం 18 కుల వృత్తుల వారికి పీఎం విశ్వకర్మ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. తర తరాలుగా కొనసాగుతూ వస్తున్న కళా నైపుణ్య మూలాలను గుర్తించడం వాటికి వన్నె దిద్దడం , సాంప్రదాయ వృత్తుల వారికి ఆధునిక దృక్పథంతో ఆర్థిక పుష్టిని కలిగించి వ్యాపార వృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో నమోదు చేసుకోవడానికి డిజిటల్ సేవ కేంద్రాలలో ఆధార్ కార్డుతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాల కోసం Email:dcdi-hyd@dcmsme.gov.in% సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు వెంటనే మంజూరు చేయాలి

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య జమ్మికుంట**

రెండో విడత దళిత నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు జమ్మికుంట పట్టణానికి చెందిన బొడికెల శ్రీనివాస్ కు రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు కాకపోవడంతో ఇటీవల ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు మంగళవారం పాడి కౌశిక్ రెడ్డి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు రెండో విడత గురించి ఇటీవల హుజరాబాద్ రివ్యూ మీటింగ్ లో చర్చించామని కానీ ప్రభుత్వం ఇంతవరకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు హుజురాబాద్ నియోజకవర్గం లో నాలుగు నుండి ఐదు వేల కుటుంబాలు రెండో విడత దళిత బంధు కోసం ఎదురుచూస్తున్నాయని సంబంధిత లబ్ధిదారులు నిధులు మంజూరు కాకపోవడం మూలంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత మంత్రులు చొరవ తీసుకొని లబ్ధిదారులకు రెండో విడత దళిత బంధు నిధులను మంజూరు చేయాలని కోరారు నిధులు మంజూరు చేయనట్లయితే భవిష్యత్తులో ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఏదురుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజకుమార్ పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు



# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**- ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్**

**సూర్య, వీణవంక**

ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో చేరండని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల, వీణవంక మోడల్ స్కూల్ ఘన్ముకుల లో కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు కలిశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో అన్ని వసతులు ఉన్నాయని, ఉన్నత విద్యను అభ్యసించిన అధ్యాపకులు కళాశాలలో ఉన్నందున ఈ కళాశాలలో చేరి మీ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, అలాగే కళాశాలలోని టీఎస్ కేసీ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాలలో బిఏ, హెచ్ఈసి, బిఏ, ఆఫీస్ మేనేజ్ మెంట్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సి డైరీ, బిఎస్సి క్రాఫ్ ప్రొడక్షన్, బిఎస్సి బిజెడ్సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు దోస్త్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, దోస్త్ లిస్టు పెట్టిన తర్వాత సర్టిఫికెట్లతో కళాశాలలో చేరాలని విద్యార్థులకు మార్గం నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. రామ్ మోహన్ రావు, రేణ ఈశ్వరయ్య, వి. స్వరూప రాణి, ఎల్. రవీందర్ లు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీరు సరికాదు

**సూర్య, వీణవంక**

సీఎం రేవంత్ రెడ్డి పై అసభ్య పదజాలంతో దూషించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీరుపట్ల రెడ్డి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలుగా విమర్శలు చేసుకోవచ్చు కానీ ఇలా అహంకార మాటలు మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. దొరలకు నిన్నటి వరకు ఊడిగం చేసిన బాల్క సుమన్ తట్టుకోలేక ఇలా రాష్ట్ర ముఖ్యమంత్రిని మంచిర్యాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో చెప్పుతో కొడతానని చెప్పును ఎత్తి చూపడాన్ని రెడ్డి సామాజిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలను బిఆర్ఎస్ పార్టీ అదుపులో పెట్టకపోతే రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గం తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పినప్పటికీ నాయకుల తీరులో మార్పు రాకపోవడం దురదృష్టకరం అని, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీలోని రెడ్డి నాయకులు చొరవ తీసుకుని ఇలాంటి దుర్భాషలకు దిగిన వారిపై బిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం చర్యలు తీసుకోనెలా చేసి రెడ్డి సమాజానికి క్షమాపణ చెప్పించాలని, లేదంటే రెడ్డి సామాజిక వర్గం నుండి ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నల్ల కొండాల్ రెడ్డి , (డబ్ల్యూఏఆర్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు పత్తి సమ్మి రెడ్డి, పోరెడ్డి తిరుపతి రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, నాగిడి రామ్ రెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కర్ర గురు రెడ్డి, అల్లువెల్లి మోహన్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, ఎదెల్లి సురేందర్ రెడ్డి, పాకాల రామ్ రెడ్డి, ఆలేటి శ్రీపాల్ రెడ్డి, మిర్యాల సమ్మి రెడ్డి, కర్ర విశ్వనాథ రెడ్డి, కాంతాల కొండాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు డింగరి హరికృష్ణ తండ్రి డింగరి శ్రీనివాసా చార్యులు జగ్గయ్య పల్లి గ్రామానికి చెందిన పొనగంటి స్వామి రావు తల్లి అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ తదితరులు పరామర్శించారు

# ఎమ్మెల్సీ బల్మూరిని కలిసిన కాంగ్రెస్ నేతలు

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట నర్సింగరావును మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎంపికైనందుకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి హుజురాబాద్ పర్యటనకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ వీరేశలింగం, సింగాపూర్ ఎంపీటీసీ గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్ లో కొనసాగుతున్న ఈవీఎం వివి ప్యాడ్ ల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ

**- అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఈవియం, వివి పాట్స్ ల ఎఫ్.ఎల్.సి పారదర్శకంగా జరుగుతుందని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. ఈవియంలను భద్రపరచిన గదులను మంగళ వారం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న ఎఫ్ ఎల్ సి, ఎన్నికల ఏర్పాట్లు ఈసీఐ నిబంధనల ప్రకారం ఎఫ్.ఎల్.సి నిర్వహణ, ఈవీయం బ్యాలెట్ యూనిట్( బియు) కంట్రోలింగ్ యూనిట్(సి యు ),వివిపాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తీనేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి తిరుమల్ రెడ్డి, ఎంఐఎం ప్రతినిధి అమీన్, బీఎస్పీ అనీల్, తెలుగుదేశం పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య, సిపిఐ (ఎం )ఎమ్. వాసుదేవ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.



## అక్రమంగా భూకబ్జాకు పాల్పడ్డ నిందితుడు

# ఆర్టిఏ మెంబర్ తోట శ్రీపతిరావు అరెస్టు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ యొక్క ఇంటి నిర్మాణ స్థలంలోకి గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా చొరబడి అప్పటికే నిర్మించి ఉన్న 8 పిల్లర్లతో సహా అప్పటికే నిర్మించిన నీటి సంపు, నిర్మాణానికి ఉపయోగించే పరికరాలను నాశనం చేసి దాదాపు 4 లక్షల నష్టం కలుగచేసారని, అట్టి వీడియోలు సైట్ వద్ద వారు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు యందు రికార్డు అయ్యిందని అనుమండ్ల రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. పోలీసులు జరిపిన విచారణలో కరీంనగ ర్లోని చైతన్యపురి కాలనీకి చెందిన తోట శ్రీపతి రావు, పొన్నాల కనకయ్య, పవన్, సిరిపురం వెంకటరాజు మరి కొంతమందిని మనుషులను మాట్లాడి ఇంటి నిర్మాణం కూల్చవల సిందిగా ఆదేశించాడని పై నేరానికి పాల్పడ్డాడని తేలినందున %ఖ/ఒవఎ 447,427,120(ఎ) తీ%/వర్క్ 34 %శీట ఙూజ% పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకుని పరారీలో ఉన్న నిందితుడిని హైదరాబాద్ లోని అంబర్ పేట్ తన సోదరుని నివాసంలో ఉన్నట్లు గుర్తించిన



స్పెషల్ టీం పోలీసులు ఎంతో చాకచక్యంగా సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి మంగళవారం తెల్లవారు జామున కరీం నగర్ కు తీసుకువచ్చారు. నింది తుడిని గౌరవ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ కోర్టులో హాజరుపరచగా కేసును పూర్తిగా పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ తోట శ్రీపతిరావు అనే నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని పోలీసులు తెలిపారు.

# సీనియర్ సిటిజెన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య - కోరుట్ల**

సీనియర్ సిటీజేన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యలయమును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ 2024 సంవత్సరం డైరీలు,క్యాలెండర్లను ,సీనియర్ సిటిజెన్ల పిలుపు అనే ప్రత్యేక పత్రికలను ,ఎమ్మెల్యే సంజయ్ ఆవిష్కరించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు,కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా, డివిజన్, మండల, పట్టణ,గ్రామాల ప్రతినిధులు కోరుట్ల ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు . వివరించారు .ఈ సందర్భంగా



ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్ తో వెంట నడిచిన సీనియర్ సిటిజెన్లకు తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తన పదవీకాలంలో అన్నివిధాలా అండగా ఉన్నారన్నారు. తాను సైతం సీనియర్ సిటీజేన్స్ ఏ సహాయం కోరినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఆదుకుంటా మన్నారు. సీనియర్ సిటీజేన్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు, రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జి.రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ ,కోశాధికారి ఎన్ .లక్ష్మీనారాయణ,కతలాపూర్ మండల అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మేడిపల్లి మండల అధ్యక్షుడు ఒద్దినేని గోవర్ధన్ రావు, జిల్లా,డివిజన్ నాయకులు రాజయ్య,లక్ష్మీ కాంతం,డివిజన్,మండలాల,పట్టణ , ప్రతినిధులు పాల్గొన్నారు.




## రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కమిషనర్ కు వినతి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణములోని 29వ వార్డు ఎల్ఐసి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మిషన్ భగీరథ పైప్లైన్ కోసం తవ్విన తవ్వకాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంస మైపోయి టూ వీలర్ కూడా ఆ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఉంది ,దీనివలన ఎల్ఐసి కాలనీవాసులు అలాగే అదే ప్రాంతంలో పలు ఆసుపత్రులకు వచ్చిపోయే రోగులకు చాలా ఇబ్బందికరంగా మారింది, కావున వెంటనే ఇట్టి రోడ్డు మరమ్మతులు చేపట్టి కాలనీవాసుల ఆసుపత్రులకు వచ్చి పోయే రోగుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు బీసీ సంక్షేమ శాఖ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాచకొండ చందు లక్ష్మణ్ సత్యం సాయి క్యాతం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గీతం ప్రకటన హర్షణీయం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల: రాష్ట్ర అధికారిక గీతంగా జయ జయహే తెలంగాణ కు కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ ప్రజాకవి అందెశ్రీ కలం నుంచి జారువాలిన ఈ అత్యద్భుత గీతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా ప్రభుత్వం గుర్తించడం ఉద్యమ సమయంలో ఎంతో ప్రజాదరణ, స్ఫూర్తిని రగిల్చిన ఈ పాటకు తగిన గౌరవం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రజా పాలన అని నిరూపించారు అని తెలంగాణ పోరాటం లో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంతోష పడే సమయం మని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్ , కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్, జనార్దన్ ,బోగ శ్రీనివాస్, వీరబత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఠాకూర్ కి భారతరత్న ప్రకటించడం హర్షణీయం

**సూర్య, మెట్ పల్లి**



కేంద్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కుల బాంధవుడైన స్వర్గీయ కర్పూరి ఠాకూర్ కి భారతరత్న అవార్డును ప్రకటించడంతో మంగళవారం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం హర్షం వ్యక్తం చేశారు. ఆనంతరం సంఘం ఆధ్వర్యంలో ఠాకూర్ ఫోటో కి పాలాభిషేకం చేసి, పూలమాలను సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చిట్యాల సత్యనారాయణ మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రెండుసార్లు పరిపాలన చేశారు ఆని అన్నారు. ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల మెప్పు పొందిన వ్యక్తి కర్పూరి ఠాగూర్ అని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఠాకూర్ సేవలను గుర్తించి భారతరత్న అవార్డునూ ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఠాకూర్ సేవలను గుర్తించి భారతరత్న అవార్డు ప్రకటించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పసునూరి రాజారాం శ్రావణ్ కుమార్ రాచకొండ భూమయ్య, శంకర్,చింతకుంట లింగం,చిట్యాల చంద్రయ్య,శంకర్, నడికుడ నడిపి సాయన్న,సమ్మెట రాజేశ్వర్,గంగాధర్, వేల్పుల సంతోష్, తదితర కుల బందువులు పాల్గోన్నారు.

## నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో వేలం పాట

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం లో జాతర సందర్భముగా భక్తుల సౌకర్యార్థం కోసం మంగళవారం రోజు పట్టేనామాలు, కొరమీసాలు అమ్ముకొనుటకు హాక్కు కోసం వేలం నిర్వహించగా ఒక లక్షయాభైఒక్క వేల రూపాయలకు (151000)వేలం పాట లో పాల్గోన్నవారు దక్కించుకున్నారని. కొబ్బరి ముక్కలు సేకరించుటకు హక్కు కోసం ముప్పైఐదు వేల (35000)రూపాయలకు వేలం పాటలో పాల్గొన్నవారు దక్కించుకున్నారని. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగురవికిషన్, దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త సత్యనారాయణరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యర్వహణాధికారి వద్లూరి అనూష తెలిపారు.

## బాల్క సుమన్ బేషరతుగా రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలి

**- ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేశ్**

**సూర్య ధర్మపురి:**



బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ డిమాండ్ చేశారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమీక్ష సమావేశంలో రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పైన ఇలాంటి అసభ్య పదజాలంతో వాఖ్యలు చేయడం వారి స్థాయికి తగదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ మెప్పు పొంది ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి మాటలు మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. ఒక వేళ బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపిగా పోటీ చేసినా సుమన్ కి ఓటమి తప్పదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఏ విధంగా మాట్లాడాలో, ప్రజాస్వామ్య పద్ధతిలో ఏ విధంగా ముందుకు వెళ్ళాలో ఒక స్పష్టమైన అవగాహన తమకు ఉందన్నారు. రేవంత్ రెడ్డి గురించి ఈ విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని, వెంటనే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింహరాజ్ ప్రసాద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫియోద్దీన్, టౌన్ యూత్ అధ్యక్షులు తిరుపతి, సుముఖ్, ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షులు శ్రవణ్, రాపర్తి సాయికిరణ్, టౌన్ బిసి సెల్ అధ్యక్షులు వొజ్జల లక్ష్మణ్, అశెట్టి శ్రీనివాస్, సీపతి సత్యనారయణ, గణేష్, నరేష్, రాజేష్, ప్రశాంత్, వడ్డేటి రాజయ్య, శ్రీకాంత్, శశి, గోపి, అభి, పోషన్న, రమణ, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకి పాలాభిషేకం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని తొమ్మిదవ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మార్గం గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు వార్డు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్గం గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన ఆర్ గ్యారంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయగా, మరో రెండు పథకాలు రెండూ వందల యూనిట్ల ఉచిత కరెంట్ మరియు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, సుప్రీంకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమిరెడ్డి కరంచంద్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జెట్టి లింగం, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ మర్రి సహదేవ్, పిప్పెరరాజేష్ న్యాయవాది ఎండి రజాక్, సల్మాన్, ఇమ్రాన్, షేక్ మహమ్మద్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నాబార్డు ధ్రువీకరణ పత్రాల పంపిణీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల కల్లెడ క్లస్టర్ పరిధిలో నాబార్డు స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళ సంఘాల సభ్యులకు ఉచిత అధునిక ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ తరగతులు నిర్వహించి ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం శ్రీ శ్రీనివాస కల్యాణ మండపం, తకళ్ళపల్లి లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డు జిల్లా అధికారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక%శీ%గా ఎదగడానికి వివిధ రకాల ఉచిత శిక్షణలు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధి కి పాటుపడుతుందని, మండలంలో ఇదివరకు లక్ష్మీపూర్ లో ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్ మరియు జ్యుట్ బ్యాగుల తయారికి ఉచిత శిక్షణలు ఇవ్వడం జరిగిందని, ఇంకా శిక్షణ లు కూడా ఇవ్వడం జరుగుతుందని



అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులకు బ్యాంక్ లు కూడా సహకరిస్తాయని,అలాగే శిక్షణ పొందిన మహిళలకు యూనిట్ల ఏర్పాటుకు ఋణ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ పి.నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘల సభ్యులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని కాబట్టి మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు చేస్తున్న వివిధ రకాల నాణ్యమైన ఉత్పత్తులకు ఆన్లైన్ మర్కెటింగ్ సంస్థలు ఫ్లిప్ కార్డ్ మరియు జియో మార్ట్ లు కూడా ముందుకు వచ్చాయని,మహిళలు ఇలాంటి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని,సెర్ప్ ద్వారా ఖచ్చితమైన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. తదుపరి శిక్షణ పొందన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ అతిథిలచే చేయడం జరిగింది. ఎపిడి ఎస్.సుదీర్,,స్పందన సంస్థ నిర్వహకులు శోభారాణి,,టి.లైఫ్ జిల్లా ఆర్గనైజర్ పొన్నాల. శిరీష రెడ్డి, యం. పి.ఓ. రవిబాబు,కెడిసిసి బ్రాంచి మేనేజర్ మెయిన్,మాజీ ప్యాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి,ఎపియం వి.గంగాధర్,సి.సి.లు బి.రవీందర్, జి.శ్రీనివాస్,వి.ఓ.ఏ.లు,శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య పెద్దపల్లి

# భూపెల్లి జ్యోతిని వరించిన మరో అవార్డు...

**సూర్య, సెంటినరీ కాలనీ**

జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ( %జీజశ్రీ% ) స్వచ్ఛంద సంస్థ ఈ నెల 4వ తేదిన జరిగిన %జీజ×% 3వ ఇన్సిలెషన్ సిరోమని సెమినార్ కార్యక్రమములో వివిధ రంగారలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ఈ అవార్డును ఇవ్వడం జరుగుతుంది. ఇందుకు గాను కమాన్ పూర్ మండలం దాసరి పల్లెకు చెందిన భూపెల్లి జ్యోతి గారు అవుట్ స్టాండింగ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అవార్డు తో సత్కరించడం జరిగింది. వీరు ఇప్పటికే బెస్ట్ ప్రోగ్రేసివ్ ఉమెన్ నేషనల్ అవార్డ్ ఢిల్లీ. బెస్ట్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపద లో ఉన్న వారికి నేను ఉన్న అని ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూ. విద్యా రంగాల్లో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దారు. కమాన్ పూర్ శ్రీ ఆది వరహా స్వామి ఆలయ డైరక్టర్ గా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మాల మహానాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా పలు కార్యక్రమాలు చేస్తూ ఏందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మంచిర్యాల %జీజ×% అధ్యక్షులు



ఆరుముళ్ళ రాజు గారి చేతుల మీదుగా ఈ అవార్డును పురస్కారం జరిగింది .మంచిర్యాల జిల్లా %జీజ×% నూతన అధ్యక్షులుగా %జీజ ణతీ%. వెంకటేష్ పలకుల గారిని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల %=ఙూ% శ్రీ వివేకానంద రెడ్డి గారు, జిల్లా ఎంప్లయ్మెంట్ ఆఫీసర్ గారు, నక్షత్రం ఇన్ఫ హైట్స్ చైర్మన్ శ్రీ కాంపాటి అనిల్ గారు మరియు %జీజ×% రాష్ట్ర, జిల్లా కమిటీ ప్రతినిదులు పాల్గొన్నారు. జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ( %జీజ×% )స్వచ్ఛంద సంస్థ ఈ నెల 4 జరిగిన %జీజ×% 3వ ఇన్సిలెషన్ సిరోమని కార్యక్రమం లో మన రామగుండం న్యూ మారేడుపాక కు చెందిన శ్రీ పురం వెంకట మాధవరావు గారిని విద్యా రత్న అవార్డుతో సత్కరించడం జరిగింది. వీరు శాతవాహన విద్యా సంస్థలు స్థాపించి గత 40 సంత్సరాలుగా విద్యా రంగానికి సేవ చేస్తు ఎంతో మంది పిల్లలకు విద్య బుద్దులు నేర్పించి ఉన్నత స్థాయిలో నిలిపారు. ఎంతో మంది అనాథ పిల్లలకు ఉచితంగా వైద్య నేర్పారు. వీరి సేవలను గుర్తించిన %జీజ×% సంస్థ కోఆర్డినేటర్ కమాన్ పూర్ గారు. %జీజ×% మంచిర్యాల ప్రెసిడెంట్ శ్రీ ఆరుముళ్ళ రాజు గారు వీరిని ఈ అవార్డుకు ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 2024 వ సంవత్స రానికి గాను నూతన %జీజ×% మంచిర్యాల అధ్యక్షులుగా %జీజ ణతీ%. వెంకటేష్ పాలకుల గారిని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల %=ఙూ% శ్రీ వివేకానంద రెడ్డి గారు. జిల్లా ఎంప్లయ్మెంట్ ఆఫిసర్ శ్రీ వెంకట రమణారెడ్డి గారు. నక్షత్ర ఇన్ఫ హైట్స్ చైర్మన్ శ్రీ కాంపాటి అనిల్ గారు మరియు %జీజ×% రాష్ట్ర, జిల్లా కమిటీ ప్రతినిదులు పాల్గన్నారు.. ఈ సందర్భంగా శ్రీ పురం వెంకట మాధవరావు గారికి ఈ అవార్డు రావడం తో పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## అవార్డులు అందుకోవడం హర్షనీయం.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలానికి చెందిన పలువురు వివిధ రంగాల్లో ఉత్తమ సేవ అందించి అవార్డు తీసుకోవడం హర్షనీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంబటి కనకయ్య, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు నక్క శంకర్, మట్ట శంకర్ లు అన్నారు. కమాన్ పూర్ మండలానికి చెందిన పలువురు తెలంగాణ రాష్ట్ర స్థాయి– 2024 అవార్డులను దాసరి రామస్వామి, సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్, సామాజిక కార్యకర్త భూపెల్లి జ్యోతి, జూల మోహన్, నల్లూరి రామ్మూర్తిలు అవార్డులు అందుకున్నారు. వీరికి ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎవరికి అవార్డులు పురస్కారాలు ఖాళీగా రావని, సేవ చేసిన వారికే గుర్తింపు ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రామస్వామి ఎన్నో సేవలు చేశారని గుర్తింపు పొందాలని అన్నారు. సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఉపయోగరమైన వార్తలు రాయడం జరిగిందని అన్నారు. వీరితోపాటు భూపెల్లి జ్యోతి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని గుర్తింపు పొందారని అన్నారు. ప్రజల మన్నల పొందిన వారికే అవార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొనగంటి రాయనర్స్, దాసరి రామచందర్, మట్ట రాజయ్య, మట్ట శంకర్, భూపెల్లి మల్లేష్, మట్ట చిన్న రాయుడు, గంధం కృష్ణ, మురళీ మనోహర్ రావు, పొన్నం నవీన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సింగిల్ విండో డైరెక్టర్ కొంకటి మల్లయ్య

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**

**- సింగల్ విండో చైర్మన్ కు అవిశ్వాస గండం ఉన్నట్లేనా..?**

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ కొంకటి మల్లయ్య మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాటారంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగల్ విండో డైరెక్టర్లు గుజ్జ గోపాల్ రావు, ఏలువాక కొమురయ్య, నాయిని పార్వతి, కాంగ్రెస్ పార్టీలో చేరగా కొంకటి మల్లయ్య చేరికతో సింగిల్ విండో చైర్మన్ కు అవిశ్వాస గండం పొంచి ఉన్నట్లే కనిపిస్తుంది. గత వారం రోజులుగా మండలంలో సింగిల్ విండో చైర్మన్ అవిశ్వాసం పెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతుండగా, ఒక్క డైరెక్టర్ తక్కువ ఉండడంతో అవిశ్వాసానికి ఆలస్యం కావడంతో మాజీ జడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ చాకచక్యంగా వ్యవహరించి డైరెక్టర్ ను కాంగ్రెస్ పార్టీలో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో చేర్పించగా అవిశ్వాసానికి త్వరలోనే తెరపడనుంది. ఈ చేరికలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సీఎల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మాజీ డైరెక్టర్ చిందం సదానందం తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయండి.

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 16న చేపడుతున్న గ్రామపంచాయతీ కార్మి కుల సమ్మెను విజయవంతం చేయాలని పెద్దపెల్లి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు కోరారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె పోస్టర్ లను గ్రామపంచాయతీ సిబ్బందితో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 16 జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు దొడ్ల రాజబాబు, కలవేని గట్టయ్య, ఎండి,గౌసోద్దీన్, చల్ల రాజయ్య,అంబాల లక్ష్మణ్, అంజయ్య, చెప్పాల మహేష్,రాజు, రాజయ్య,సమ్మయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఓఏఐ బ్రాంచ్ కమిటీ జాయింట్ సెక్రటరీ ని కలసిన ఆర్జీ-3 బృందం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో నూతనంగా అధికారుల సంఘం(సిఎంఓఏఐ) బ్రాంచ్ కమిటీ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన గోదావరిఖని ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ ని మంగళవారం ఆర్జీ-3 %ఐ%ఎపిఎ ఏరియా అధికారుల సంఘం నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3%ఐ%ఎపిఎ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## తెరాస కార్యకర్తలకు అండగా ఉంటాం.

**-పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెరాస కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన తెరాస కార్యకర్త బస్వపత్రి సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తెరాస సభ్యత్వ బీమా రూ. 2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే దాసరి మనో రెడ్డి మృతిని తల్లిదండ్రులైన స్వరూప సదానందం లకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను తెరాస అధిష్టానం కష్టకాలంలో ఆదుకుంటుందన్నారు. కార్యకర్తలు ఎలాంటి అధైర్యపడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య, నాయకులు సుంకం మల్లారెడ్డి, నూనెటి కుమార్, ఈర్ల శ్రీనివాస్, కూకట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కుష్టు నివారణ పై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మంగళవారం కుష్టు నివారణ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని జనవరి 30 నుంచి ఈనెల 13 వరకు కుష్టు నివారణ పై అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఎలాంటి అంగవైకల్యం రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ఎం డి టి చికిత్స ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చన్నారు. శరీరం మీద మొద్దు బారిన మచ్చలు ఏర్పడి స్పర్శ కోల్పోవడం, రాగి రంగు వర్ణంతో ఉండి శరీరం పాలిపోయినట్లు ఉండడం, మచ్చల మీద చెమటలు రాకుండా ఉండడం తదితర లక్షణాలు ఉంటే కుష్టి వ్యాధిగా భావించి చికిత్స తీసుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ బి. దేవి సింగ్.హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఏ ఎన్ ఎం సరోజన,ఆశాలు,విద్యార్థులు పాల్గొన్నారు.



## జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్లపై వర్క్ షాప్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా మెకానికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ మంగళవారం ముగిసింది. స్పేస్ ఛేజ్ సహకారంతో డ్రోన్లపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ కు హాజరైన వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. రెండవ రోజున డ్రోన్ల విడి పరికరాలతో అసెంబ్లింగ్ చేశారు. తయారు చేసిన 25 డ్రోన్లను కళాశాల క్రీడా మైదానంలో ఎగురేశారు. ఇట్టి కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో జరగగా విభాగాల అధిపతులు దుర్గారావ్ (ఇఇఇ), శ్రీనివాసులు (సివిల్), రాంనరేశ్ (సిఎస్ఇ), ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, ఫ్యాకల్టీ ఇంచార్జి స్వప్న, స్టూడెంట్ కో–ఆర్డినేటర్స్ సాయి, ఈశ్వర్, మేఘన, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి.

**సూర్య పెద్దపల్లి**

మాదిగలు రాజకీయ వివక్షకు గురవుతున్నారని, పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని మాదిగలకే కేటాయించాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాదిగ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లిలో జనాభా ప్రాతిపాదికన మాదిగలు అధికంగా ఉన్నా ఇప్పటివరకు ప్రాతినిత్యం వహించే అవకాశం రాలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా స్థానికంగా ఉన్న మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ నెల 14న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. 1954 నుండి ఇప్పటివరకు మాలలకు, నేత కాని వారికి ఎంపీ టికెట్ కేటాయించడం వల్ల వారే లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మార్చి 5న 10 వేల మందితో పెద్దపల్లిలో మాదిగ డప్పులతో ర్యాలీ నిర్వహించి భారీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సంకనపల్లి లక్ష్మణ్, కోటగిరి పాపయ్య, మాటూరి దుర్గయ్య అరికీల లక్ష్మణ్, కల్వల మల్లేశం, బొంకురి సాగర్, తాండ్ర శ్రీనివాస్, నెరుమెట్ల రామస్వామి పాల్గొన్నారు.



# డబుల్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తాం

**- మూడు నెలల్లో లబ్ధిదారులను గృహప్రవేశం చేపించే బాధ్యత నాది... - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో అధికారులతో కలిసి డబుల్ బెడ్ రూం ఇళ్లను ఎమ్మెల్సీ జీవన్రెడ్డి మంగళ వారం సందర్శించి డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్లలో మూడు నెలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పనపై అధికారులతో సమీక్షించి, అంచనాలు రూపొందించి, పనులు ప్రారంభించి మూడు నెలల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నరు.ఉగాది నాటికి మురికికాలువలు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా మౌలిక వసతులు కల్పించే బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రేపటి నుండే పనులు ప్రారంభిస్తామని, మూడు నెలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉగాది నాటికి మురికికాలువలు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. 2009లో ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు 111 ఎకరాల భూమి సేకరించి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద 2009లో 4వేల ఇళ్లకు పునాది వేసింది తానేనని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి గుర్తు చేశారు. భూమి సేకరించి, స్వంత ఇళ్లు ఇవ్వాలనే సంకల్పంతో అర్హులను గుర్తించి 4000 మందికి ఇళ్లు మంజూరు చేశామని అన్నారు.



ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎన్నికల ముందు ఆదరాబాదరాగా డబుల్ బెడ్ ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించకుండానే ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని ఆరోపించారు. తాను ఓడిపోయినప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం లభించిందన్నారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి టీచర్స్ కాలనీ లో నివాసముంటున్న ఎర్రవెల్లి వేణుగోపాలరావు గత నెల 31వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాత్రికి ఇంటికి చేరుకొని చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోనీ బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్న నేపథ్యంలో సోమవారం పెద్ద కలవల సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా పోలీస్ లు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ లోని భగత్ నగర్ కు చెందిన మునుగంట్ల విజయ్ కుమార్, భూపాలపల్లి జిల్లా మొట్లపల్లి గ్రామానికి చెందిన మోల్పూరి రాజు లు పెద్దపల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీ లో రెండు ఇళ్లల్లో చోరీకి పాల్పడి 18 తులాల బంగారం దొంగిలించినట్లు తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని నిందితుల స్నేహితురాలైన హైదరాబాదులో నివాసముంటున్న రమ్య వద్దకు తీసుకెళ్లి భద్రపరిచి సోమవారం ఆ నగలను తీసుకొని మంచిర్యాల వెళుతున్న క్రమంలో పోలీసులు పట్టుకుని బంగారాన్ని రికవరీ చేశారు.నిందితుల ఇద్దరిపై గతంలో కూడా పలు చోరీ కేసులు ఉండగా రమ్య పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందింతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎసిపి ఎడ్ల మహేష్ తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, సిఐ ఆర్.కృష్ణ, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్, పెద్దపల్లి ఎస్సై.2 మల్లేష్, క్రైమ్ పార్టీ సిబ్బంది కానిస్టేబుల్ ప్రభాకర్, రాజు, శివ లను పెద్దపెల్లి డిసిపి అభినందించారు

## ఎట్టకేలకు భాద్యతలు స్వీకరించిన కొడిమ్యాల గ్రామ ప్రత్యేక అధికారి

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం అయిన మేజర్ గ్రామపంచాయతీ కీ ప్రత్యేక అధికారి గా భాద్యతలు స్వీకరించిన జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి జరుపుల ప్రతాప్ సింగ్. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్ర%శీ% లో గ్రామ సర్పంచ్ ల పదవీ కాలం ముగియడం తో వారి స్థానాల్లో ప్రత్యేక అధికారులను నియమించింది. మండలం లోని కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ తప్ప మిగత అన్నీ గ్రామాలలో ఈ నెల రె%శీ%డవ తేది నాడు అధికారులకు కేటాయించిన గ్రామాలలో ప్రత్యేక అధికారులు గా భాద్యతలు స్వీకరించారు.మొదట కొడిమ్యాల గ్రామ పంచాయతీ కి మండలానికి చెందిన ఒక కీలక అధికారిని కేటాయించారు.మళ్లీ తదుపరి రోజు మరో మండల కీలక అధికారి కి భాధ్యతలు ఇచ్చారు.అని జాబితాలో ఉన్నప్పటికీ మండలం లోని కీలక అధికారులు కొడిమ్యాల గ్రామ పంచాయతీ కి ప్రత్యేక అధికారి గా భాద్యతలు స్వీకరించటానికి ఆసక్తి చూపలేదు.దీంతో జిల్లా అధికారులు చేసేది ఏమి లేక జిల్లా అధికారిని కేటాయించారు.కొడిమ్యాల కు ప్రత్యేక అధికారి గా భాధ్యతలు చేపట్టక పోవటానికి గ్రామ రాజకీయాల ఒత్తిళ్ల కారణమే అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.మండలం లోని పలు గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల జాబితా రెండు మూడు సార్లు మార్పులు చేర్పులు జరిగాయని వీటికి ఏ ఒత్తిళ్లు పని చేసినాయో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కొడిమ్యాల గ్రామ పంచాయతీ కి ప్రత్యేక అధికారి గా భాధ్యతలు స్వీకరించిన జరుపుల ప్రతాప్ సింగ్, ను శాలువాతో సన్మానించిన గ్రామపంచాయతీ ఈవో మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ ఎంలు ఆశా వర్కర్లులు తదితరులు.

## గ్రామస్థుల వెంటే ఉంటూ అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..**

**సూర్య ఇబ్రహీంపట్నం**



గ్రామస్థుల వెంటే ఉంటూ అభివృద్ధి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు వీధుల గుండా తిరుగుతూ గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ వృద్ధులను పలకరించి,అవ్వ పింఛన్లు వస్తున్నాయా అని ప్రేమగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ మెయిన్ రోడ్ లో ఉన్న భగీరథ నీళ్ల లీకేజీలు కనబడడంతో, వెంటనే లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని, గ్రామ ప్రత్యేక అధికారి ప్రభును కోరారు. స్మశాన వాటికకు వెళ్లేదారిలో వీధి దీపాలు లేవని, ఏర్పాటు చేయించాలని, ఎమ్మెల్యేను గ్రామస్తులు కోరారు. సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించడంతో ఆయన స్పందించి, వీధి దీపాల ఏర్పాటుకు సిసి రోడ్ల నిర్మాణానికి, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బస్టాండ్ వద్ద విద్యార్థులు బస్ కోసం ఉండగా, వారి వద్దకు వెళ్లి బాగా చదువుతున్నారా, బస్సులు సమయానికి వస్తున్నాయా, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరికీ భయపడవద్దని ధైర్యంగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా మీ వెంట ఉంటానని, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం లేదని, అధైర్య పడవద్దని, ఏ ప్రభుత్వమున్నా నేను అభివృద్ధి చేయిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ప్రభు,అర్ఐ రమేష్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి జాలేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఏఈ లు అరుణ, అఖిల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ, ఆయా శాఖల అధికారులు, నాయకులు జగన్ రావు, భారత్ రెడ్డి, నేమురి సత్యనారాయణ, రెబ్బసి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల కొత్త ఉద్యోగాల భర్తీ అని చెప్పి... 60 ఉద్యోగాల నోటిఫికేషన్లు

**- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అధికారంలోకి రాగానే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి , కోదండరాం ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 60 గ్రూప్ -1 ఉద్యోగాల నోటిఫికేషన్ తో ఆరంభం చేసిందని ...ఈనెలాఖరు వరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఒక లక్ష 99940 ఉద్యోగ ఖాళీలను గుర్తించి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ ఖాళీల వివరాలు స్పష్టం చేయడంతో పాటు వెంటనే నోటిఫికేషన్లు ఇస్తే నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుంటుందని, ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 1,60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, 42 వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించిందని కోర్టు కేసుల కారణంగా నియామకాలు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 2024 డిసెంబర్ 31 నాటికి ఇస్తామన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వేల 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

## దళిత బంధు లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**సూర్య, హుజురాబాద్**



దళిత బంధు లబ్ధిదారులు ఎవరు అధైర్యపడవద్దని, త్వరలోనే రెండో విడత డబ్బులను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని, టిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్సీ నిధులతో ప్రహరీ గోడకు భూమి పూజ.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని ఇటిక్యాల లో ఒడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ద్వారా మంజూరైన సీడీపీ నిధులు రూ.3 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ నాయకులు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు,ఎంపీటీసీ రాధాదిరెడ్డి,పాక్స్ ఛైర్మెన్ మహిపతి రెడ్డి,ఉప సర్పంచ్ శేఖర్,కంటే విష్ణు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మాజీ సర్పంచ్లు శ్రీనివాస్, నారాయణగౌడ్, గంగరెడ్డి, మాజీ ఎంపీపీ కాటి పెల్లి గంగారెడ్డి, నాయకులు భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి, స్వామి రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో 'బిరుదు' అంత్యక్రియలు.

**- కడసారి చూపుకు తరలివచ్చిన వేలాది తమ్ముళ్లు.**
**- శోకసంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు.**
**- పాడే మోసిన ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య - సుల్తానాబాద్**



సోమవారం గుండెపోటుతో కన్ను మూసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అంత్యక్రియలు సుల్తానాబాద్ పట్టణంలో తరలివచ్చిన వేలాది తమ్ముళ్ల అశ్రునయనాల మధ్య ఘనంగా పూర్తయ్యాయి. మంగళవారం ఆయన స్వగ్రామం సుల్తానాబాద్ లోని ఆయన నివాసం నుండి బయలుదేరిన అంతిమ యాత్ర కు బిరుదు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. కడసారి తమ నేతను చూసుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు ఆయన పార్థీవ దేహాన్ని చూసి కంట తడిపెట్టారు. బిరుదు రాజమల్లు అంత్యక్రియలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు దగ్గర ఉండి చూసుకున్నారు. అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్, బిరుదు రాజమల్లు పాడే మోసారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు హయాంలో నియోజకవర్గంలో వందలాదిమంది తమ్ముళ్లు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ఆప్యాయతగా ఒరేయ్ తమ్మి అంతా బాగున్నావా అంటూ పిలిచే అన్న రాజ మల్లన్న ఇక లేరని అభిమానులు దారి పొడవునా కంటతడి పెట్టారు. అన్నా అంటూ ఆప్యాయతగా పిలుచుకునే అన్న బిరుదు రాజమల్లు ఇక లేరు అంటూ సుల్తానాబాద్ పట్టణం దుఃఖ సాగరంలో మునిగింది. అజాత శత్రువు బిరుదు రాజమల్లు అంతిమ వీడ్కోలు యాత్ర లో నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతో గ్రామాల సమగ్ర అభివృద్ధి

**- మరోసారి మోడీని ప్రధాని చేయాలి - ఎంపీ బండి సంజయ్ కుమార్**

**సూర్య, హుజురాబాద్,**

రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలను నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు మంగళవారం రాత్రి హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధుల నుండి డబ్బులను కేటాయించిందని అన్నారు వీటి ద్వారా గ్రామాలలో పలు కార్యక్రమాలు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు చేపట్టినరని అన్నారు రాష్ట్రంలో అధికారం చలాయించిన టిఆర్ఎస్ పార్టీ కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గానీ అభివృద్ధి పట్ల సరైన విధానం లేదని అన్నారు ప్రధాని మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాల పట్టణాల అభివృద్ధి సాధ్యమైందని అన్నారు ఒక్కొక్క గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అనేకమంది లబ్ది పొందాలని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి చేసే బిజెపి ప్రభుత్వానికి ఓటు వేయడం ద్వారా మరింత మేలు జరుగుతుందని అన్నారు. మరోసారి మోడీని ప్రధాని చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహిళలతో ఆయన పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు బింగి కరుణాకర్ , నేరెళ్ల మహేందర్ గౌడ, రాముల కుమార్, గంగిశెట్టి రాజు, శశిధర్, విజేందర్ రెడ్డి దేవేంద్రరావు, తూర్పాటి రాజు, కొలిపాక శ్రీనివాస్, మాసాడి ముత్యంరావు, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సంరక్షణలో అశ్రద్ధ వద్దు

## - హెూంగార్డ్స్ కు వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
ప్రజా సేవలో నిరంతరం విధులు నిర్వహించే హెూం గార్డ్స్ తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని హెూం గార్డ్స్, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తోపాటు వైద్యులతో కలిసి తో శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిలాల్లో పని చేస్తున్న 198 హెూం గార్డ్స్ సిబ్బంది తోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలీసు సిబ్బంది రాత్రింబవళ్ల పని చేయడంతో పాటు ప్రతి రోజు ఎన్నో సవాళ్లతో అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాలో పని చేస్తున్న 198 హెూం గార్డ్స్ కు మద్దతుగా జిల్లా పోలీస్



శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డ్స్ కి హెల్త్ కార్డులు అందజేయడం జరిగింది వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని, ప్రజలకి నిష్కళంకమైన సేవలను అందించే ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండడంతోపాటు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్న ఎస్పి, 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరంలో జిల్లా లో పని చేస్తున్న హెూం గార్డ్ తోపాటు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య తో పాటు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి రవీందర్, పల్మనాలజిస్ట్ డాక్టర్ కోడం విక్రమ్, ఎముకల వైద్య నిపుణులు రాజేందర్, ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ యాదగిరి గౌడ్, మోహనకృష్ణ, కార్డియాలజిస్ట్ శ్రీకాంత్, స్త్రీల వైద్య నిపుణులు లీలా శిరీష, గీతా వాణి, న్యూరాలజిస్ట్ డాక్టర్ మంజుష, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వంశీ, డెంటల్ స్పెషలిస్ట్ డాక్టర్ శివరామకృష్ణ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి, శ్రవణ్ అభినవ్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.






## సిఎం రేవంత్ రెడ్డి కి సుమన్ క్షమాపణలు చెప్పాలి

### - టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్

**సూర్య, హుజురాబాద్**
సిఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కార్యదర్శి దొంత రమేష్ అన్నారు. మంగళవారం ఆయన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చెన్నూరు ప్రజలు ఆయనను చిత్తుగా ఓడించారని, అయినప్పటికీ బాల్క సుమన్ తన తీరు మార్చుకోవడం లేదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, ఎక్కడికక్కడ అడ్డుకుంటారని అన్నారు. ప్రజలు ఓడించినప్పటికీ ఇంకా గుణపాఠం నేర్చుకోలేదని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, నాయకులు సందమల్ల బాబు, టేకుల శ్రావణ్, బిఆర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



నిన్నటి రోజు టిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని దహనం చేయ దానికి నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలో ఎవరు మాట్లాడలేని భాషను కేసీఆర్ మాట్లాడాడని, అంతకంటే ఎక్కువ రేవంత్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు. అధికారం కోల్పోయి న బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఇంకొకసారి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే ఇచ్చిన హామీలపై అడగాలే తప్ప ఇలా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, వైద్య శివప్రసాద్, కాముని వనిత, వెలుముల స్వరూప, మడుపు శ్రీదేవి, మ్యాన ప్రసాద్, కల్లూరి చందన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అహంకారాన్ని చూసేఎన్నికల్లో తగిన గుణపాఠం.

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి.

**సూర్య, ఇల్లంతకుంట**



రాష్ట్రంలో గత ప్రభుత్వ అహంకార పాలనలో ప్రజలు విసిగిపోయి, బిఆర్ఎస్ పార్టీ కి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పిన పదవి ఉన్నట్లు భ్రమలో నాయకులు ఉంటున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వసుల వెంకటి లు తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి అనుచిత వాక్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించడానికే సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేయించిన కేటీఆర్ తమ వైఖరిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వద్ద మెప్పు పొందడానికి ఇలాంటి అనుచిత వాక్యాలు చేశారని, దళితులం అనే ముసుగులో ఏ ఒక్క దళిత బిడ్డ కైనా సహాయం చేసినవా, కాంగ్రెస్ పార్టీ కి వస్తున్నా ఆదరణ చూసి తట్టుకోలేకబాల్కా సుమన్ లాంటి బానిసలతో చేపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆనందరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులుప్రసాద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, మైనార్టీ అధ్యక్షులు జమాల్, మహిళ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యరెడ్డి, మామిడి నరేష్, జెట్టి మల్లేశం, కరుణాకర్ రెడ్డి ఎస్సీ సెల్ కార్యదర్శి కాసుపాక రమేష్ లింగం దాసు, సుజాత, నర్సింగ్గం, నేతబాబు, అనిల్, శ్రీకాంత్, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆర్వే రెడ్డి, పరశురాములు, కేశవులు, శేఖర్, సాయి, నరేందర్ రెడ్డి రమేష్, బాల్ రెడ్డి, కాసూపక శంకర్, మధు, రమేష్, కుమార్, దామోదర్ రెడ్డి, చంద్రమౌళి, వీరేశం, శ్రీనివాస్, నవీన్ రెడ్డి, ముజాఫర్, సుధాకర్, రాజు లు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ కి పద్మశాలి సంఘం ఆహ్వానం

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి శోభాయాత్రకు రావలసిందిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈనెల 12న మార్కండేయ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలో శివ భక్త మార్కండేయ స్వామి శోభాయాత్ర పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా అందరు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ కోవలోనే మంగళవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని కలిసిన సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ, ఉపాధ్యక్షులు మోర రవి, ప్రధాన కార్యదర్శి మండల సత్యం లతోపాటు పలువురు పద్మశాలి సంఘం నాయకులు బండి సంజయ్ ని కలిసి మార్కండేయ జయంతి వేడుకలకు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్రసమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రం లో చేనేత విగ్రహం వద్ద విద్యార్థినుల ఆత్మహత్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ఎస్సీ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య ఘటన పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న హాస్టల్ వార్డెన్ పైన అందులో పని చేస్తున్న ఉద్యోగుల పైన చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటని, బాధ్యులను వెంటనే ఉద్యోగాల నుండి తొలగించాలని అన్నారు. వసతి గృహాల్లో రక్షణ కరువైందని అన్నారు. బాధిత విద్యార్థినిల కుటుంబాలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో న్యాయం జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్. నాయకులు సందీప్, రుద్రవేని ధనుష్, సంపత్, ఆకాష్, భబ్లు, రాఘవేంద్ర, శివప్రసాద్, స్వామి, భార్గవ్, అఖిల్, జగన్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు బండపల్లి వాసి ఎంపిక

**సూర్య, చందుర్తి**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి 10%ఎ% మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి మునీందర్ రెడ్డి ఎంపికయ్యారు, డిసెంబర్ 30, 31 వ తేదీలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీల్లో విశేష ప్రతిభా కనబరిచిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మునీందర్ రెడ్డి మాట్లాడుతూ తాను మాస్టర్ అథ్లెట్స్ పోటీల్లో ఇప్పటికే చాలా పథకాలు అందుకోవడం జరిగింద న్నారు, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు.

## పాఠశాలలో గోరుముద్దకు విరాళాలు

**సూర్య, చందుర్తి**
చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశము ఎస్ఎంసి చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా సమావేశంలో పాఠశాల మౌలిక సదుపాయాలపై కమిటీ సభ్యులచే చర్చించి నివేదిక తయారు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న స్థానిక సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు స్థానిక ఎంపీటీసీ పులి రేణుక సత్యం కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ అలాగే మరి కొందరు కమిటీ సభ్యులు తల్లిదండ్రులు కలిసి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పదివేల రూపాయలు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయ జయంతి ఉత్సవాలకు ప్రత్యేక కమిటీని నియమించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



పట్టణ పద్మశాలి సంఘం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో త్వరలో జరగనున్న మార్కండేయ జయంతి ఉత్సవాల కు ప్రత్యేకించి కమిటీని ఏర్పాటు చేయాలని పద్మశాలి జాతీయ పరిషత్ అధ్యక్షుడు కొక్కుల భాస్కర్ కోరారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మశాలి జాతీయ పరిషత్ అధ్యక్షుడు కొక్కుల భాస్కర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో జరగనున్న మార్కండేయ జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం, జిల్లా యువజన సంఘం, మహిళా సంఘం పదవీకాలం ముగిసినందున మార్కండేయ జయంతిని జరపడానికి ప్రత్యేకించి ఒక కన్వీనర్ను నియమించ చాలని డిమాండ్ చేశారు. అన్ని కులాలను కలుపు తూ మార్కండేయ జయంతి ఉత్సవాలు జరిపేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కొక్కుల భాస్కర్, కుసుమ విష్ణు కోరారు.

# హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు
- అసెంబ్లీ ఎన్నికల్లో లక్షలాది భోగస్ ఓట్లు పడ్డాయి
- బీజేపీలో చేరే వారికే రాజకీయ భవిష్యత్తు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతు న్నారని చెప్పారు. మంగళవారం కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుటారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లా డుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరా బాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచే స్తోంది.



ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాత బస్తీలోనూ హిందువులంతా ఓటు బ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయ బోతున్నం అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరిం చాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బ్రుందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని అన్నారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే



శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసిందనీ అన్నారు.గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి పల్లె నిద్ర చేయాలి. నగరాల్లో బస్తీ నిద్ర చేయాలి. 24 గంటలపాటు ఆ గ్రామంలో, బస్తీలో ఉండి ప్రజలతో, కార్యకర్తలతో మమేకం కావాలి. చారిత్రాక కట్టడాలు ఉంటే సం దర్శించాలి. కొత్త ఓటర్లుంటే వారితో మమేమకం కావాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరికలపై ఏ రాజకీయ పార్టీ అయినా వారి మనుగడ చూసుకుంటుంది. కానీ ప్రజలు మాత్రం బీజేపీనే ఆదరిస్తున్నారు. ఎందుకంటే ఈ దేశానికి దశ దిశ చూపబోయే నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేనని విశ్వసిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల భవిష్యత్తు బాగుండాలంటే వారంతా బీజేపీలో చేరడం ఉత్తమం అని అన్నారు.

# మహిళలు చిన్నారులకు అండగా భరోసా సెంటర్‌లు

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- భరోసా కేంద్రాన్ని వర్చ్యువల్ గా ప్రారంభించిన రాష్ట్ర డి.జి.పి రవి గుప్తా



**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళ భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను అక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మహిళలు,చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా మంగళవారం రాష్ట్ర డీజిపి రవిగుప్తా డీజిపి కార్యాలయం నుండి జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని వర్చ్యువల్ గా ప్రారంభించారు. ప్రధాన కార్యాలయం నుండి జరిగిన ఈ కార్యక్రమంలో ఉమేన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజిపి శిఖా గోయల్ , అడిషనల్ డీజిపి సీఐడి మహేష్ భగవత్, మల్టీ జోన్-1,2 ఐజీ తరుణ్ జోషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళ భద్రతకు భరోస నిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను అక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు CWC ద్వారా భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి వుంటూ బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ చట్టాలన్నీ పోక్సో చట్టం, పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బాధితులకు బరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, హత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు, పిల్లల పై జరిగే నేరాలను, అత్యాచారాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని మహిళలు, యువతులు, బాలికలకు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీ వెంకటస్వామి, %జఖూ, వాదీ% ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ జానిమియా, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత, నిజాయితితో పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- ఫిబ్రవరి 7 నుండి 15వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిబద్ధతతో, నిజాయితీగా తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నూతనంగా నియామకం చేయబడిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు జరిగిన ఒకరోజు శిక్షణ సమావేశానికి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విధుల్లో ఏమాత్రం ఆలసత్వం, నిర్లిప్తత వహించకుండా, గ్రామాలను సందర్శించి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తూ, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామపంచాయతీ ప్రణాళికలు, పన్నులు,వసూళ్లు, త్రాగునీటి సరఫరా, అనుమతులు తదితర అంశాలపై జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ నెల 7వ తేది నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్య డ్రైవ్ ను నిర్వహించాలని సూచించారు. జాతీయ ఉపాధి హామి పథకం క్రింద చెపట్టే పనలను వచ్చే మార్చి లోగా పూర్తిచేయాలన్నారు. సెగిరికేషన్ షెడ్లు, విద్యుత్ దీపాల నిర్వహణ, ఇంటింటి త్రాగునీరు వంటి ప్రదాన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీలత, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, డి డబ్ల్యు ఓ సరస్వతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేందర్, ఈఈ రామ్ కుమార్, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి, ఎంపీఓ లు ఓ జగన్మోహన్ రెడ్డి,కిరణ్, ఎస్ బి ఎం రమేష్, డీటీఎం సురేందర్ రెడ్డి, డిఎల్పిఓ లత, డిపిఎం ప్రసాదులు పాల్గోన్నారు.



# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు బోనాలు సమర్పించుకునేందుకు బారులు తీరారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన ప్రసాదాలు నైవేద్యంగా వండుకొని బోనం మొక్కు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి.

# మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘులు

- కరీంనగర్ ఫుడ్స్ పేరిట శ్రీకారం
- విక్రయాలకు అనువైన స్థలాలను గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు సాధికారత దిశగా పయనించేందుకు జిల్లాలో కరీంనగర్ ఫుడ్స్ పేరిట జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా రుచి, శుచితోకూడిన స్థానిక తినుబండరాలను అందించేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అద్వర్యంలో నిర్వహించిన జిల్లా మానిటరింగ్ కమిటి (వీధి విక్రయదారులు) సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేలా పియం స్వనిధి పథకం ద్వారా జిల్లాలోని కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, చోప్పదండి మరియు కొత్తపల్లి మున్సిపల్ పరిదిలోని వీధి విక్రయదారులకు రుణాలను అందించడం జరుగుతుందని, రెండవ సారి అందించే 20వేల రుణాల మంజూరులో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో 3 స్థానంలో నిలిచిందని తెలిపారు. రుణాలను తీసుకున్న వారందరు వారి రూణాలను సక్రమంగా చెల్లించేలా చూడడంతో పాటు వారికి కలిగే లబ్దిని గురించి వివరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి తదుపరి లభించే లబ్ది వర్తించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ల తరలింపుతో విక్రయదారులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ వారు ఏర్పాటు చేసిన షెడ్ ల వద్ద వార సంతలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. వీది విక్రయదారులకు ఐడి కార్డులు, రిజీస్ట్రేషన్ ల జారీ లో అలస్యం కాకుండా చూడాలన్నారు. మున్సిపాలిటీలలో విక్రయాలకు అనువుగా షెడ్ ల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ప్లాస్టిక్ ను



నిరోదించే దిశగా జిల్లా కలెక్టర్ మహిళా సంఘాల ద్వారా “భర్తన్ బ్యాంక్” అనే వినూత్న కార్యక్రమానికి జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని . ఈ కార్యక్రమం ద్వారా స్టీల్ వంటపాత్రలను టెంట్ హౌజ్ నిర్వహకులకంటే తక్కువ కిరాయితో అందించే కార్యక్రమానికి పాత్రలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పిడి మెప్మా బి. రవీందర్,ఎల్డియం ఆంజనేయులు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా, పట్టణ మిషన్ కోఆర్డినేటర్లు, అడిషనల్ జిల్లా మిషన్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన విఆర్ఏ లు, వారసులు

**సూర్య జిగిత్యాల**

విఆర్ఏ ల రాష్ట్ర సంఘం అధ్వర్యంలో జగిత్యాల జిల్లా విఆర్ఏ లు, వారి వారసులు మంగళ వారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ లు, తెలంగాణ ఉద్యమాల రథ సారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ను, అమర్ అలీ ఖాన్ లను కలిశారు. విఆర్ఏ ల సమస్యలు వివరించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. 61 ఏండ్ల పై బడిన వారిని పదవీ విరమణ చేపిస్తూ వారి స్థానంలో వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నట్లే 55 - 61 ఏండ్ల వయస్సు గల విఆర్ఏ ల స్థానంలో వారి వారసులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కేవలం ఐదారు ఏండ్ల సర్వీస్ లో ఉద్యోగ విరమణ పొందితే ఎలాంటి ప్రతి ఫలాలు రావడం లేదని వారు వాపోయారు. పూర్వం నుండి వార సత్వంగా సేవలు అందిస్తూ




చాలీ చాలని గౌరవ వేతనం తో విధులు నిర్వహిస్తున్న విఆర్ఏ లను ఆదుకొని వయస్సు మీరిన ఉద్యోగస్తుల కుటుంబాలలో వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం తీసిన 81, 85, 98 జీవోలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త జీవోలు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ జీవో ల వలన 2500 మంది విఆర్ఏ లకు తీరని నష్టం కలుగుతుందన్నారు. కనీసం ఒక్క నెల జీతం కూడా పొంద కుండానే 350 మంది పదవీ కాలం ముగిసి విరమణ పొందారని, వారికి తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. 55 ఏండ్ల పై బడి 61 లోపు ఉన్న విఆర్ ఏలకు గుర్తింపు కార్డుల జారీ నిలిపి వేసి వారి స్థానంలో వాళ్ల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ జీతంతో వారసత్వంగా ఈ ఉద్యోగం చేస్తున్న అనేక కుటుంబాలు ఆర్థిక స్థోమత లేక నేడు రోడ్డున పడ్డుతున్నాయని వారు వివరించారు. ముఖ్య మంత్రి దృష్టి కి, రెవెన్యూ శాఖ మంత్రి దృష్టి కి తీసుకవెళ్లి మా సమస్యలు తీర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరాం, అమర్ అలీ ఖాన్ లు తమ వంతు కృషి చేసి సమస్య పరిష్కారం చేసే దిశగా పాటు పడతామని హామీ ఇచ్చారు.

## మెపా జిల్లా కార్యవర్గకమిటీ నియామకం

**సూర్య మల్యాల**



ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నికయ్యారు జిల్లాఅధ్యక్షుడిగా ఇబ్రహింపట్నం కు చెందిన శ్రీ పిట్టల వంశీ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా బొజ్జ నర్సయ్య ముదిరాజ్ ను,ఉపాధ్యక్షులు నేమూరి నరేష్ ముదిరాజ్ ను, సంయుక్త కార్యదర్శులు బత్తిని కిషన్ చోప్పరి శ్రీనివాస్ ముదిరాజ్ లను నియమించినట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్థులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని, వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ–డీ గ్రూపు నుంచి బీసీ–ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మెపా ఉద్యమిస్తున్నదని అన్నారు.తమను వెంటనే బీసీ–ఏలోకి మార్చాలని,లేదంటే ప్రత్యేక రిజర్వేషన్ గ్రూపును ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెలలో జరిగే కులగణనలో ముదిరాజ్ జనాభాను క్షుణ్ణంగా లెక్కించాలని, అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రారంభించేలా కృషిచేయాలని కోరారు. రూ.1000 కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు.తమకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు అప్పగించిన మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందరు, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం

**సూర్య మేడిపల్లి**

చెన్నూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పు చూపెడుతూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మేడిపల్లి,బీమారం రెండు ఉమ్మడి మండలాలలో మంగళవారం రోజు రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాల్క సుమన్ దిష్టి బొమ్మ ను దహనం చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి మాట్లాడుతూ బాల్క సుమన్ నోటి దురుసు తగ్గించుకోకపోతే నోరే లేకుండా చేస్తాం,ముఖ్య మంత్రికే చెప్పు చూపెడుతావా అంటు దుయ్యబట్టారు.బాల్క సుమన్ బేశరతుగా క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాల్క సుమన్ పై కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలెందర్ రెడ్డి,అధికార ప్రతినిధి చేపురి నాగరాజు, బిసి సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,ఎస్ సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాజర్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ అన్వర్,వైస్ ప్రెసిడెంట్ కుంట శంకర్,సీనియర్ నాయకులు నల్ల భూమా రెడ్డి, కొండ్రా గంగాధర్,దాసరి శంకర్,ఊరుమాడ్ల నర్సయ్య,బద్దం రాజేందర్,నాగరాజు,కృష్ణ,నారాయణ, మ్యాదరి రాజన్న,బీమారం మండల నాయకులు లచ నాయక్, నీరటి మల్లేశం,యువజన నాయకులు హరీష్,నరహరి,జీవన్ రెడ్డి,జెలెందర్ రెడ్డి,మహేష్ రెడ్డి,తిరుపతి రెడ్డి, బందెల గంగాధర్,ఎంపీటీసీ శంకర్,గంగన్న,నర్సయ్య,గణేష్,చెక్కపెల్లీ సంజీవ్,చెక్కపెలీ శంకర్,బొమ్మెన ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువజన సంఘానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జిగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామ ఎస్సీ మాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంగళవారం కలిశారు. గ్రామంలో సర్వేనెంబర్ 17 లో స్థలాన్ని అంబేద్కర్ యువజన సంఘం పేరున పట్టా ఇప్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలెక్టర్, అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూపెళ్లి శ్రీనివాస్,నాయకులు తదితరులు ఉన్నారు

## దాబాల్లో మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలే

### - ఎస్ ఐ. డి. సుధాకర్

**సూర్య.ఇల్లంతకుంట.**



మండలంలో గల దాబాల్లో ఎవరైనా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చట్ట రీత్యా చర్యలేనని ఎస్ ఐ డి. సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం ఆకస్మిక ంగా ఎస్సై డి.సుధాకర్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృంధాలుగా ఏర్పడి వెంకట్రావుపల్లి, ఇల్లంతకుంట, పెద్ద లింగాపూర్ గ్రామాల్లో, మండలంలోని అన్ని దాబాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఏఎస్ఐ మోతిరా%శీ%, హెడ్ కానిస్టేబుల్ లు లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి కానిస్టేబుల్ లు మధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఈనెల 16న సార్వత్రిక సమ్మెకు బీడీ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు బీడీ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సామల మల్లేశం తెలిపారు.సిరిసిల్ల కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సామల మల్లేశం మాట్లాడు తూ కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అనేక కార్మిక చట్టాలను రూపొందించి దేశంలో కార్మికులు బతకలేని పరిస్థితికి తీసుకు వచ్చారని అన్నారు.ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు బీడీ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటిం చారు.ఈ సమ్మె బందులో ప్రతి బీడీ కార్మికురాలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న బొగ శ్రావణి

**సూర్య జిగిత్యాల టౌన్**

జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో శ్రీ ఎల్లమ్మ జాతర మహొత్సవంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా . బోగ శ్రావణిప్రవీణ్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చలిగల్ బూత్ అధ్యక్షులు ఇత్తడి రాజిరెడ్డి, చింతపల్లి సతీష్, బందెల మల్లయ్య, గాజుల జగదీష్, బొల్లారం రాజేష్, వెలుమ రాములు బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు జగిత్యాల క్రీడాకారిణి

**సూర్య జిగిత్యాల**



ఈ నెల 6 నుండి 10వ తేదీ వరకు ఒడిస్సాలో జరుగుతున్న జూనియర్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొం టున్న తెలంగాణ బాలికల జట్టుకు జగిత్యాల కు చెందిన క్రీడాకారిణి కారుణ్య ప్రాతినిధ్యం వహిస్తుందని జగిత్యాల జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి- డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారిని కారుణ్యను విశ్వ ప్రసాద్, నిరంజన్ కుమార్, రవికుమార్, కృష్ణ ప్రసాద్, విద్యాసాగర్, వేణు, మంగ, రాజ్ కుమార్ అభినందించారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం

### - ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దాసరి నవలోక, మాజీ పాలక వర్గానికి గ్రామస్తులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నూనెటి సంపత్,ఎంపీడీవో రామ్మోహన్ చారి ,తహసీల్దార్ జాహెద్ పాషా, హాజరై సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని సన్మానించి మెమొంటోలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యమవుతుందని, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం సర్పంచ్ లు కృషి చేశారని చిన్నరాతుపల్లి గ్రామాన్ని మాజీ సర్పంచ్ దాసరి నవలోక అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ ధీరజ్, మండల వైద్య అధికారి మహేందర్ ,ఎంపీఓ గోవర్ధన్ , దాసరి నరేందర్ ,దాసరి విష్ణు ఉల్లాల ధనంజయ్,ఉల్లాల పారిజాత ,లక్ష్మణ్, గుడాల సుగుణ,అనిల్ ,కోట శ్రీనివాస్, కార్యదర్శి మల్లేశ్వరి, శ్రీనివాస్ ఉన్నారు.

## బాల్క దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య మల్యాల**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టి బొమ్మను మంగళవారం మండల కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్క సుమన్ అధికారం పోయిన అక్కసుతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రవర్తన మార్చుకపోతే నాలుక కోస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి సర్పంచులు రాస మల్ల హరీష్ ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు శనిగారపు తిరుపతి బిసి సెల్ మండలఅధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్ చొప్పదండి నియోజకవర్గ యువజనప్రధాన కార్యదర్శి శ్రీ కోట శ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు వినయ్ కాంగ్రెస్ నాయకులు తాళ్ల హరినాథ్ నక్క అనిల్ దూడంరామాంజనేయులు సాయి మారుతి శ్రీనివాస్ గంగాధర్ ప్రశాంత్ శ్రావణ్ అరుణ్ మల్లేశం వెంకటేష్ ఇమామ్ పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పెన్షనర్ల భేటి.

**సూర్య జిగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో భేటీ అయినట్లు ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతిపాదించిన పలు ప్రతిపాదనల ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తెచ్చామన్నారు.ప్రతి నెలా పెన్షనర్లకు మొదటి తేదీనే పెన్షనర్లకు పెన్షన్లు అందించాలని,2023 జనవరి నుంచి పీఆర్సీ ఆమలు చేయాలని,బాకీ పడిన డి.ఎ.డి.ఆర్.ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత రావు,ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీయుద్దీన్, కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,కార్యదర్శి ఎలదాసరి లింగయ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## గట్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య - సుల్తానాబాద్**

గత నెల గుండె పోటు తో మృతి చెందిన పూసాల మాజీ సర్పంచ్, ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి గట్టయ్య కుటుంబాన్ని ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు మంగళవారం పరామర్శించారు. గట్టయ్య తనయుడు ఐపీఎస్ పాఠశాల కరస్పాండెంట్ సంజీవ్ కుమార్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. అనంతరం గట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ వెంట చక్రదర్ రావు,కోడం అజయ్ , మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ పల్లా సురేష్ , పడాల స్వామి గౌడ్ , పడాల సతీష్ , ఆరెపల్లి రాహుల్ , తోట వెంకటేష్ పటేల్ , ఆరెపల్లి రాకేష్, సత్యం,ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య-గోదావరిఖని:**



ఎన్నికల హామీగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఇప్పటికే రెండు హామీలు కాగా తాజాగా మరొక రెండు హామీల అమలుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆ పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 రోజుల ప్రజా పాలనను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల్లో అశేష ఆధరణ పొందడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారి విధానం లేకపోవడం వల్ల చాలా అవినీతి జరిగిందని, లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడం కోసం కమీషన్ల పేరిట లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కృంగిపోయి ఆ ప్రాజెక్టు ఇప్పుడు ప్రశ్నార్థంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని, ఇప్పటికే రెండు హామీలు అమలవుతుండగా తాజాగా ఇప్పుడు మరో రెండు హామీలు అమలు చేయడం వల్ల ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని కాంగ్రెస్ పార్టీ పొందిందని వివరించారు. ముఖ్యంగా మహిళలకు వంట గ్యాస్ సిలిండర్ రూ.500లకే ఇవ్వడం వల్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతపల్లి రవి కుమార్ యాదవ్, పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్, బొమ్మక శ్శైలజ రాజేష్, వెంగళ పద్మబాబు, జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శేఖర్, కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, రహీం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్, కౌటం సతీష్, దాసరి విజయ్, పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్, నజీమోద్దీన్, దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, చంద్రమోహన్, గుమ్మడి రవి, దీపక్, మద్దెల శ్రీనివాస్, మాలెం మధు, నాయకురాళ్లు రజిత, శోభ, జ్యోతి, కనకలక్ష్మి, లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, అనీల్, వంశీ పాల్గొన్నారు

# కల్వకుంట్ల బానిస కుక్క బాల్క సుమన్

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు: కనకం అశోక్**

**సూర్య - మానకొండూర్ :**



కల్వకుంట్ల కుటుంబానికి బానిస కుక్క అయిన బల్క సుమన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే హక్కు లేదని మానకొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాటలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వరంగల్ - కరీంనగర్ రహదారిపై బల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు .అనంతరం మానకొండూరు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కనకం అశోక్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా పాలన చూసి జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.బాల్క సుమన్ 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో ఎక్కడ తిరగలేకుండా చేస్తాం బిడ్డ సుమన్ అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ ,మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, ఎంపిటిసి చలిగంటి సంపత్, మహిళా నాయకులు కవిత, పద్మ, నాయకులు మీసా సత్యనారాయణ, ఎండీ ఇర్ఫాన్, జడల రమేష్, కుమార్ ,సతీష్ ,లక్ష్మణ్ ,బుర్ర శ్రీధర్, బందెల మహేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవార్డు లు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ( జేసిఐ) స్వచ్ఛంద సంస్థ ఈ నెల 4వ తేదిన జరిగిన 3వ ఇన్సిలెషన్ సిరోమని సెమినార్ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి పలు అవార్డు లను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఆర్డీవో వివేకానంద రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, నక్షత్రం ఇన్ఫ హైట్స్ చైర్మన్ కాంపాటి అనిల్, మంచిర్యాల జేసిఐ అధ్యక్షులు ఆరుముళ్ళ రాజు, మరియు రాష్ట్ర, జిల్లా కమిటీ ప్రతినిదులు హాజరయ్యారు. కమాన్ పూర్ మండలం దాసరి పల్లెకు చెందిన భూపెల్లి జ్యోతి ని అవుట్ స్టాండింగ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అవార్డు తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ఇప్పటికే బెస్ట్ ప్రోగ్రేసివ్ ఉమెన్ నేషనల్ అవార్డ్ ఢిల్లీ, బెస్ట్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపద లో ఉన్న వారికి నేను ఉన్న అని ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూ, విద్యా రంగాల్లో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దారు. కమాన్ పూర్ శ్రీ ఆది వరహా స్వామి ఆలయ డైరక్టర్ గా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మాల మహానాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలిగా పలు కార్యక్రమాలు చేస్తూ ఏందరికో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అదే విధంగా రామగుండం న్యూ మారేడుపాక కు చెందిన పురం వెంకట మాధవరావు ని విద్యా రత్న అవార్డుతో సత్కరించడం జరిగింది. వీరు శాతవాహన విద్యా సంస్థలు స్థాపించి గత 40 సంత్సరాలుగా విద్యా రంగానికి సేవ చేస్తు ఎంతో మంది పిల్లలకు విద్య బుద్దులు నేర్పించి ఉన్నత స్థాయిలో నిలిపారని, ఎంతో మంది అనాధ పిల్లలకు ఉచితంగా వైద్య నేర్పారని అన్నారు. అదే విధంగా మంచిర్యాల జిల్లా జేసిఐ నూతన అధ్యక్షులుగా డా. వెంకటేష్ పలకుల ని ఎన్నుకోవడం జరిగింది.

# వంద రూపాయల ఫీజుతోఆరు రోజుల చికిత్సా శిబిరాన్ని నియోగించుకోగలరు

**సూర్య- కోరుట్ల**

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల , లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలో కేవలం 100 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజుతో అన్ని రకాల వయస్సుల వారు ఈ మెడికల్ చికిత్సలో పాల్గొనవచ్చని ఇందులో ఆక్యూప్రెజర్, మాగ్నెటిక్ చికిత్స ఆరు రోజులు అందించబడునని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్రమోహన్ పేర్కొన్నారు. ఈ చికిత్స ఫిబ్రవరి 7 నుండి 12వ తేదీ వరకు కోరుట్ల పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్ లో గల టీచర్స్ క్లబ్ భవనంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇట్టి చికిత్స శిబిరంలో మెడ నొప్పి, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, కళ్ళు, రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం, అసిడిటీ, నడుం నొప్పి, తుంటినొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, నిద్రలేమి, బ్రాంకైటీస్మై, చెవి, ముక్కు తదితర 100 రకాల వ్యాధులకు చికిత్స కేవలం నామమాత్రం ఫీజు 100 రూపాయల తో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల నుండి రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు రోజూ 15 నుండి 20 నిమిషాల పాటు ఉచితంగా చికిత్సను డాక్టర్ థెరపీస్ట్ సంతోష్ గోస్వామి( %వీణ అఅ ఖఎబ),ఐతీ%.సురేందర్ సింగ్ (%వీణ అఅ ఖఎబ%) గార్ల నేతృత్వంలో నిర్వహించబడునని క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్రమోహన్ 94404 68505 ఈ నెంబర్ లో, సెక్రెటరీ కుందారపు మహేందర్..9542572424, కోశాధికారి కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్..9440031343, మహిళా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు వనపర్తి రమ్య..9491597506, కార్యదర్శి కుందారపు ప్రేమలత.9912107111, కోశాధికారి కొండ బత్తిని రాధిక. 7013519761గార్లను సంప్రదించి తెలుసుకోగలరని పేర్కొన్నారు.

# దేశాయిపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాల పండుగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలంతా నెత్తిన బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరి గ్రామ చివర్లో గల పోచమ్మ దేవాలయానికి బోనాలతో చేరుకొని నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన ఉబిది నరేష్ ఎలాంటి అనుమతులు లేకుండా శంకరపట్నం మండలంలో కొనుగోలు చేసి మంగళవారం తన టాటా ఏసీ వాహనంలో తరలిస్తుండగా అటు వైపు గస్తీకి వెళ్ళిన పోలీస్ వాహనం తనిఖీ చేయగా సుమారు 40 క్వింటాళ్ల రేషన్ నిర్ధారించి వాహనంతో పాటు బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ తో పాటు యజమాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదర్శం

**- అల్పాహారానికి 1లక్షన్నర విరాళం - విద్యార్థులు ఉపాధ్యాయుల కృతజ్ఞతలు**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో వారికి ప్రోత్సాహకరంగా అల్పాహారం అందించడం కోసం తన మొదటి నెల జీతం నుండి 1,50,000 విరాళం ఇచ్చి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ విరాళాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి లక్షన్నర రూపాయలు చెక్ అందించారు. పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం పెద్దమనసుతో తన మొదటి నెల జీతం నుండి లక్ష యాభై రూపాయలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించిడం పట్ల కాట్నపెల్లి గ్రామ జడ్పి హై స్కూల్ విద్యార్థులతో పాటు గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ శ్రీ వెంకట రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే ఔదార్యాన్ని అభినందిస్తూ వారికి తమ ధన్యవాదాలు తెలియజేశారు.





# గోరు ముద్ద కార్యక్రమానికి విరాళం ఇచ్చిన రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్

**సూర్య వేములవాడ టౌన్**

నూకలమర్రి పాఠశాలలో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం అందజేయాలని ఉద్దేశంతో రోమాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు రోమాల ప్రవీణ్15 వేల రూపాయలు స్కూలు యజమానియానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను చదివిన రోజులలో తను పడ్డ కష్టం తను ఎదుర్కొన్న సమస్యలు ఇప్పటి విద్యార్థులు పడకూడదని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కొరకు మా ఫౌండేషన్ తరపున విద్యార్థులను ఆదుకుంటామని భవిష్యత్తు కూడా వారికి మరింత సేవ చేయడానికి ఎల్లవేళలా ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి ఎంపీటీసీ బొడ్డు రాములు - శంకరవ్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్ర సదానందం, మాజీ సర్పంచ్ వకులబరణం శ్రీనివాస్, ఈర్యా నాయక్, పర్శారములు ,కమలాకర్, అంజనికుమర్,ేంకబ్, శంకరయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలో డాక్టర్ కొట్టె కుమార్ ఆధ్వర్యంలో ఒడేడు, ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లోని 8,9,10వ తరగతుల విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. సుమారుగా 120 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా ఒడేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు, ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నలుగురు విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారికి సరియైన ఆరోగ్య సూచనలు చెప్పి మెడిసిన్ అందజేయడం జరిగింది. డాక్టర్ కొట్టె కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి పోషకాలు కలిగిన ఆహారం అందించాలని, ఉడకబెట్టిన గ్రుడ్లు, పాలు, పండ్లు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రఘు నాయక్, ఏఎన్ఎం సరోజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య జమ్మికుంట**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు స్థానిక గాంధీ చౌరస్తాలో బాల్క సుమన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ముఖ్యమంత్రిపై మరోసారి వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఎగ్గని శ్రీనివాస్ సతీష్ రెడ్డి స్వామి దాస్ ముద్దమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు బాల్క సుమన్ చిత్రపటానికి చెట్టుకు ఉరేసి చెప్పుల దండలు వేశారు

**సూర్య శంకరపట్న**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానంటూ అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వైఖరిని నిరసిస్తూ మంగళవారం శంకరపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి ఆధ్వర్యంలో బాల్క సుమన్ చిత్రపటాని చెట్టుకు ఊరేసి చెప్పుల చీపురు దండలు వేసి వేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిన ప్రభుత్వం మరో రెండు



గ్యారెంటీలను ఈ బడ్జెట్లో అమలు చేస్తామని ప్రకటించడాన్ని చూసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు కురిపిస్తున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక భయంతో మతి తప్పి మాట్లాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన బాల్క సుమన్ అనుచితంగా వ్యవహరించారని ఆయన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొపగొని బసువయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గరిగే ప్రభాకర్,మానకొండూర్ నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షారుక్, కిసాన్ సెల్ అధ్యక్షులు రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూర్ సదానందం, నాయకులు దేవు నూరు కిష్టయ్య,దుర్గం సంపత్, తిరుపతి,కనకం హరీష్, అదేపు ఓదెలు, భూమ ప్రవీణ్, నిలవేణి బుచ్చయ్య, మేకల సుభాష్, రాకేష్, మాతంగి యాదయ్య, ,బడిసే శ్రీనివాస్. గోదారి రాజు. కనకం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు కేసీఆర్ ను అంటే ఊరుకునేది లేదు

**-ఖబర్దార్ సీఎం రేవంత్ రెడ్డి**

**సూర్య వేములవాడ టౌన్**



14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర సాధనలో కొట్లాడిన ఉద్యమకారుడు కెసిఆర్ ను పళ్ళెత్తు మాట అన్న ఊరుకునేది లేదని బిఆర్ఎస్ యువజన నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ పట్ల చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ మంగళవారం తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన ధ్యేయంగా కొట్లాడి సాధించి తొమ్మిదిన్నర సంవత్సరాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో కె సి ఆర్ నిలిపారని అన్నారు. నిరసన కార్యక్రమంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్, బత్తుల మహేందర్ యాదవ్, గుడిసె అరుణ్ కుమార్, తుమ్మల దిలీప్, కొమిరె వెంకట సాయి, పార్వతి మహేష్, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ పర్వేజ్, లింగం రాకేశ్, షేక్ రఫీక్.లు ఉన్నారు.

**రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన నాయకుల బైండోవర్...**

తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, బత్తుల మహేందర్ యాదవ్, గుడిసె అరుణ్ కుమార్, తుమ్మల దిలీప్, కొమిరె వెంకట సాయి, పార్వతి మహేష్, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ పర్వేజ్, లింగం రాకేశ్, షేక్ రఫీక్ లను వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ డిప్యూటీ తాసిల్దార్ రజిత ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జగిత్యాల బాలిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ బాలికల జట్టుకు జగిత్యాల బాలిక కారుణ్య ఎంపికైంది. ఫిబ్రవరి 6 నుండి 10వ తేదీ వరకు ఒడిస్సాలో జరుగుతున్న జూనియర్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటున్న తెలంగాణ బాలికల జట్టుకు జగిత్యాల కు చెందిన క్రీడాకారిణి కారుణ్య ప్రాతినిధ్యం వహిస్తుందని జగిత్యాల జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి- డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారిని కారుణ్యను విశ్వ ప్రసాద్, నిరంజన్ కుమార్, రవికుమార్, కృష్ణ ప్రసాద్, అజయ్ బాబు, విద్యాసాగర్, వేణు, మంగ, రాజ్ కుమార్ అభినందించారు.



## విహార యాత్రల వల్ల వినోదం,విజ్ఞానం పెంపు

**- రాయికల్ తహసిల్దార్ ఎంఎ ఖయ్యూం.**

**సూర్య,రాయికల్**

విహారయాత్రల వల్ల విద్యార్థులకు వినోదం తో పాటు విజ్ఞానం పెంపొందుతాయని రాయికల్ తహసిల్దార్ ఎమ్ఎ ఖయ్యూం అన్నారు. మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాల అధ్వర్యంలో విద్యార్థులు విహారయాత్రకు వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయికల్ తహసిల్దార్ ఖయ్యూం పాల్గొని విద్యార్థులకు విహార యాత్రల వల్ల కలిగే లాభాలను వివరించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు వెంకటేశ్వర రావు,రవీందర్,ఉపాధ్యాయులు సాయికృష్ణ, కిషోర్, కవిత, శృతి, స్రవంతి,నాగరాజు, గోదావరి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ శేకర్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి,గ్రామ నాయకులు రాజశేఖర్,నల్లాల మల్లారెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేట నాగాలయంలో పలు టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో పలు టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో విక్రం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ఈ నెల 8న ఆలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు పలు టెండర్లకు వేలం పాట నిర్వహించబడును అని ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలో ఒక సంవత్సరం పాటు కొబ్బరికాయలు,పూజా సామాగ్రి విక్రయించడానికి రూ.10000 ధరావత్ చెల్లించాలని, లడ్డు పులిహోర ప్రసాదం విక్రయించడానికి రూపాయలు 2000 ధరావత్, కొబ్బరికాయలు ప్రోగు చేసుకోవడానికి 1000 ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని,వీటి కాలపరిమితి ఒక సంవత్సరం పాటు ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బెల్లం విక్రయించడానికి రూ.2000 ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.వేలం పాట పూర్తయిన వెంటనే హెచ్చు పాటాదారుడు 50 శాతం డబ్బులు చెల్లించి,రసీదు పొందవలెనని, వేలం పాటలో పాల్గొనదలచిన వ్యక్తులు ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు,బ్లాంక్ చెక్కుతో టెండర్ లో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**సూర్య మేడిపల్లి**

మండలంలోని విలయతా బాద్ గ్రామానికి చెందిన పీట్ల ఇంద్రయ్య69అనే వ్యక్తి గతకొంత కాలంగా మద్యానికి బానిస అయ్యి జీవితం పై విరక్తి చెంది మంగళ వారం రోజు తెల్లవారు జామున తన ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.మృతునికి ముగ్గురు కుమారులు.మృతుని భార్య వెంకటమ్మ పిర్యాదు మేరకు ఏ ఎస్ ఐ హాసన్ మహమ్మద్ కేసు నమొదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం జమ్మికుంట ఎస్ఐ ఎస్. రాజేష్ పట్టుకున్నట్లు తెలిపారు. మానేరు నుండి ఇసుకను తరలిస్తూ సైదాబాద్ క్రాసింగ్ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇసుక ట్రాక్టర్ యజమాని రాచపల్లి శ్రీకాంత్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మరొక ట్రాక్టర్ ను ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న మరొక ట్రాక్టర్ ను పట్టుకొని ఎంవిఐ హుజురాబాద్ కి పంపించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వాటి సమాచారం తమకు అందించాలని ఎస్ఐ కోరారు.

## దాతల సహకారంతో అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

**సూర్య వేములవాడ టౌన్**



దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 1013 వ రోజుకు చేరుకుందనీ మై వేములవాడ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న ఆలయ పార్కింగ్ వద్ద, భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేదలకు, అన్నార్తులకు ప్రతీరోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి నేటి అన్నదాతలుగా మద్దూరి వత్సల భానుమూర్తి దంపతులు వారి కూతురు మనస్విని ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, వీరగోని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంచిర్యాల కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చెప్పు చూపిస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసేలా, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని అవమానించేలా మాట్లాడడం ఆయన దురహంకారం కు నిదర్శనం అన్నారు. ఆయన చెప్పు లేపి, ఉపయోగించిన భాషా, మాటలు వివిధ ఛానల్, దినపత్రికలల్లో వచ్చాయని వాటిని సాక్ష్యంగా సేకరించి క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. అంతకు ముందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్లేపల్లి దుర్గయ్య మాట్లాడుతూ దళిత కార్డు ముసుగులో సీఎం కేసీఆర్ కు బానిసలాగా వ్యవహరించే బాల్క సుమన్ కు సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. అధికారం పోయిందని అనే అసూయ, అసహనం, అహంకారంతో, ఇష్టరీతిన మాట్లాడుతున్న సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దుర్గయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య , కాంగ్రెస్ అనుబంధం సంఘాల బాధ్యులు, నాయకులు బొల్లి శేఖర్, దయాల శంకర్ , రవీందర్ రెడ్డి, గాజుల రాజేందర్, రమేష్ రావు , యూత్ కాంగ్రెస్ నాయకులు సామ్రాట్, వంశీ, గుండ మధు, బీరం రాజేష్, నాగేంద్ర, మహేష్, మనపురి నరేష్, ఉల్లా నదీమ్, సంతోష్, రాజి బాబా ,ప్రదీప్, హరీష్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 412 మందికి కారుణ్య నియామకాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా 412 మందికి సింగరేణి ఉద్యోగం ఇవ్వనుంది. ఈ మేరకు బుధవారం హైదరాబాదులో మంత్రులు బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండ సురేఖ, సిఅండ్ఎండి ఎన్.బలరాం చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నారు. ఏపీఏ డివిజన్ లో 10, భూపాలపల్లి డివిజన్ లో 58, బెల్లంపల్లి ఏరియా లో 15, కార్పొరేట్ లో 11, కొత్తగూడెం డివిజన్ లో 29, మందమర్రి డివిజన్ లో 52, మణుగూరు డివిజన్ లో 14, ఆర్జీ-1 డివిజన్ లో 48, ఆర్జీ-2 డివిజన్ లో 42, ఆర్జీ-3 డివిజన్ లో 37, శ్రీరాంపూర్ డివిజన్ లో 86, ఇల్లందు డివిజన్ లో 10 మంది తో మొత్తం 412 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేయనున్నారు.

## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పార్థివ దేహానికి చెన్నూరు ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆర్టీసీ ఎండి సజ్జనార్, ఎమ్మెల్సీ టి. భాను ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, చందుపట్ల రామ్ రెడ్డి, మాజీ టీఎస్ టీఎస్ చైర్మన్ రాకేష్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ యాత్రలో వివేక్ వెంకటస్వామి కుమారుడు, పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ యువ నేత గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, తమ తండ్రి స్వర్గీయ వెంకటస్వామి(కాకా) తో రాజమల్లుకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు, అజాత శత్రువుగా బిరుదు రాజమల్లు రాజకీయాల్లో కొనసాగారని అన్నారు. ఆయన మరణం నియోజకవర్గ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.

## బాధితులకు అండగా భరోసా కేంద్రం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గురైన మహిళలు బాల బాలికలకు భరోసా రక్షణ కోసం అండగా భరోసా కేంద్రాలు ఉంటాయని పెద్దపల్లి డిసిపి చేతన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా మంగళవారం పెద్దపెల్లి పట్టణంలోని రంగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి చేతన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు న్యాయపరమైన సలహాలతో పాటు వైద్య సహాయాన్ని కూడా భరోసా కేంద్రంలో అందించబడతాయని తెలిపారు. బాధితులకు భరోసా కేంద్రాలు ఆశ్రయం కల్పిస్తాయని ప్రభుత్వపరంగా నష్టపరిహారాన్ని అందజేస్తాయని అన్నారు ఈ కేంద్రాలలో లీగల్ మెడికల్ సిబ్బందితో పాటు సహాయ సిబ్బంది గా మహిళలు విధులు నిర్వహిస్తారని బాధితులు పోలీస్ స్టేషన్ వెళ్లకుండా బరోసా కేంద్రంలో సహాయ సహకారాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎడ్ల మహేష్ సిఐ ఆర్. కృష్ణ, ఎస్సై మల్లేష్,, భరోసా కేంద్ర%శీ% సిబ్బంది పాల్గొన్నారు.

# కుల వృత్తుల అభ్యున్నతికి కేసిఆర్ కృషి చేశారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో కుల సంఘాల,కుల వృత్తులు అభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు బోనాల జాతం మహోత్సవానికి హాజరై రేణుక ఎల్లమ్మ దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామం లో,పట్టణం లో గౌడ సంఘం అభివృద్ధికి నిదులు మంజూరు చేశాం అన్నారు. హరిత హరం లో తాటి,ఈత మొక్కలు నాటడం, నీరా ను తెలంగాణ వ్యాప్తం చేయటం ద్వారా గౌడకులస్తులు ఉపాధి అవకాశాలు మెరుగు అయ్యాయన్నారు. వైన్‌షాపుల టెండర్లలో గౌడ కులస్తులకు 15శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. కోకాపేట్‌లో ఐదెకరాల స్థలం కేటాయించి గౌడ



భవనం నిర్మించామని, కల్లు గీత కార్మికులకు ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని తెలిపారు. కేసిఆర్ కుల వృత్తులకు జీవం పోశారు. దళిత కుటుంబాలు, గొల్లకురుమలు, బ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, రజక, చేనేత, బెస్త/ముదిరాజ్, వెనుకబడిన కుటుంబాలు, ఇంకా మైనార్టీలకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా ఆదు కుంటూ వారి బతుకులకు భరోసా కల్పించింది అని, వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని గతంలో ఏ ప్రభుత్వాలూ చేయని విధంగా అనేక వృత్తులకు చేయూతనిస్తూ మరుగునపడుతున్న పలు వృత్తులను బి అర్ ఎస్ ప్రభుత్వం ఆదుకున్నది అన్నారు. వెనుకబడిన పలు సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక సంక్షేమ పథకాలను అందుబాటులో తీసుకొస్తూ వారి ఆర్థికపరమైన అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా తోడ్పాటును అందించారు అని అన్నారు. గీత వృత్తిపై ఆధారపడిన వారికి 2016 పింఛన్ అందిస్తున్న మొట్ట మొదటి ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు.. బి అర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించింది అని తెలిపారు. చల్ గల్ గ్రామం లో గౌడ సంఘం అభివృద్ధికి నిదులు మంజూరు చేసింది అని,చల్ గల్ లో అభివృద్ధి సంక్షేమ పథకాలకు గత ప్రభుత్వం పెట్టిన ఖర్చు 51 కోట్లు అని అన్నారు. నేల నెల గ్రామాలకు నిదులు కేటాయింపు చేసి,గ్రామాల అభివృద్ధి కి కృషి చేసిన సర్కార్ తెలంగాణ సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సర్పంచ్ ఎల్ల గంగనార్సు రాజన్న,ఉప సర్పంచ్ పద్మ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు పుదరి శ్రీనివాస్, నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ లు చెప్పాలి

**సూర్య, వీణవంక**



సిఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సుమన్ పై మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సునీల్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైన కావని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని, బేషరతుగా సిఎం రేవంత్ రెడ్డి కి బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు అన్నారు. సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన తరువాత మతిభ్రమించి మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటైపోయిందని, దళిత సామాజిక ముసుగులో నువ్వు ఏది మాట్లాడితే అది నిజమని అనుకునేవారు లేరని, ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం అయితే నిన్ను బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల కొండాల్ రెడ్డి, ఎండీ. సాహెబ్ హుస్సేన్, జున్నుతుల మధుకర్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, దాసారపు లక్ష్మణ్, పొరెడ్డి తిరుపతి రెడ్డి, సమ్మిరెడ్డి, వీణవంక గ్రామ శాఖ అధ్యక్షుడు రజాక్, రంగన్న, పర్లపల్లి ప్రసాద్, కర్ర గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రభు దాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగౌరవపరిచే విధంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని మైత్రి హోటల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాఈ విధమైన వ్యాఖ్యలు చేయడంతో తెలంగాణ ప్రజల దృష్టిలో మీరు విలువలను కోల్పోయారు. ఇది తెలంగాణ సంస్కృతి కాదనీ అన్నారు. ప్రజా ప్రతినిధిగా పదవి చేపట్టిన బాల్క సుమన్ ఇంకా అవివేకిగా మాట్లాడుతున్నారు.గతంలో కేసీఆర్ రండా, వెధవలు, సన్నాసులు అని మాట్లాడిన మాటలు నీకు గుర్తు లేదా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మా కార్యకర్తలు సమ్యమనం పాటిస్తున్నారు అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నగర కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపెల్లి బాబు, రామిడి రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, నిహాల్ హైమద్, సిరిపురం నాగప్రసాద్, మహమ్మద్ అమేర్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ ఫ్లెక్సీ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఫ్లెక్సీ ని దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బాల్క సుమన్ వెంటనే వెనక్కు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో ఆయన ఎక్కడ పర్యటించిన అడ్డుకుంటామని అన్నారు. ఆయనపై కేసు నమోదు చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చొప్పదండి విజేందర్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు యండి. అఫ్సర్, బిసి సెల్ అసెంబ్లీ నాయకులు కుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, బిసి సెల్ నాయకులు సమ్మెట సంపత్, ఎర్ర రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటా కిరణ్ రెడ్డి, సందమల్ల బాబు, పెరుమాండ్ల బిక్షపతి, ఆవుల సంపత్, మేడుదుల తిరుపతి, బొల్లవేణ పోచయ్య, జక్కుల రమేష్, మిడిదొడ్డి శ్రీనివాస్, వేల్పుల కుమార స్వామి, కాశిరెడ్డి రామక్రిష్ణ, ఎన్ఎస్ యుఐ నాయకులు గాలిబు నరేష్, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం రాఘవేంద్ర, నాగరాజు, బిక్షపతి, యండి తౌసిఫ్, యండి. ఆసు, విష్ణు, కిరణ్ రెడ్డి, రత్నాకర్, మధుకర్ రెడ్డి, రియాజ్, సాధిక్, రాజయ్య, మహిళా నాయకురాల్లు సొల్లు సునిత, పుల్ల రాధ, దాసరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీలలో సత్తా చాటిన స్వస్తిక

**సూర్య, హుజురాబాద్**



అబాకస్ వేదిక్ మాథ్స్ లో విద్యార్థులకు పరకాలలో నిర్వహించిన పోటీలలో మంచి ప్రతిభ సాధించి సత్తా చాటింది. కొక్కుల స్వస్తిక ఇటీవల పరకాల లో వివిధ పాఠశాల విద్యార్థులకు అబాకస్ వేదిక్ మాథ్స్ లలో పోటీలు నిర్వహించగా హుజురాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయానికి చెందిన స్వస్తిక న్యూ శాతవాహన హైస్కూల్ కు చెందిన హరి, మహేష్ లకు బహుమతులు సాధించారు. కాగా వీరిని శాతవాహన కరస్పాండెంట్ వకులాభరణం వెంకటేశ్వర్లు, ఆదర్శ కరస్పాండెంట్ పరాంకుశం కిరణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వరూపారాణి, కుమారి, షాహిన్లు అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా జయ జయహే తెలంగాణ

**- టీఆర్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు గజభీంకార్ గోవర్ధన్**

**సూర్య, ధర్మపురి:**

తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా జయ జయహే తెలంగాణ కు కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ధర్మపురి మండల శాఖ హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గజభీంకార్ గోవర్ధన్, దాసరి భీమయ్య మాట్లాడుతూ ప్రజాకవి అందెశ్రీ కలం నుంచి జారువాలిన ఈ అత్యద్భుత గీతాన్ని రాష్ట్ర అధికారిక గేయంగా ప్రభుత్వం గుర్తించడం ఉద్యమ సమయంలో ఎంతో ప్రజాదరణ, స్ఫూర్తిని రగిల్చిన ఈ పాటకు తగిన గౌరవం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ద్వారా తెలంగాణ పోరాటం లో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంతోష పడే సమయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ టీఎఫ్ మండల అధ్యక్షుడు బండారి సతీష్, ప్రధాన కార్యదర్శి భైరిశెట్టి ధర్మేందర్, సభ్యులు శ్రీకాంత్, వెంకటరమణ, రాజేష్, తిరుపతి, సుధాకర్, రాజన్న, ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కవ్వం మధు నియామకం

**సూర్య, కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల%శీ% లోని పూడూరు గ్రామానికి చెందిన కవ్వం మధు జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నియామకం అయిన కవ్వం మధు మంగళవారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రను అందుకున్నారు.పార్టీకి చేసిన సేవలను గుర్తించి నమ్మకం తోటి తనను నియమించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధుసూదన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డికి ప్రత్యేక ధ్యనవాధాలు తెలిపారు.ఈ సందర్భంగా కవ్వం మధు మాట్లాడుతూ భవిష్యత్ లో కష్టపడి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా అని తెలియజేసారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా విద్యాధికారికి టి ఆర్ టి ఎఫ్ వినతి**

**సూర్య, జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందులో ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ పరిశీలన ప్రక్రియ చేపట్టి సర్వీస్ రెగ్యులేషన్ ఉత్తర్వులు అందించుటకు కోరడం , ఎస్ఎస్సి 2023 మూల్యాంకన విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ టీఏ,డీఏలు చెల్లించుటకు కోరడం, ఎస్ఎస్సి మే 2022 పరీక్ష విధులలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయుట కై కోరడం వంటి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు



# రేగుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గ నియామకం

**సూర్య, మల్లాపూర్**

మండలంలో ఆదర్శంగా నిలిచిన రేగుంట గ్రామ ఆల్ యూత్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గనవేని మల్లేష్, ఉపాధ్యక్షుడు ఎలేటి శేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి వేములవాడ దేవరాజం, కోశాధికారి చెన్నూరి రమేష్, క్రీడా ఇంచార్జ్ మహ్మద్ ముస్తఫా, నిమ్మల అశోక్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అశోక్, కార్యదర్శి సిరికొండ మహిపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామమంతా ఒకటిగా స్పోర్ట్స్ క్లబ్ ఎర్పాటు చేసుకోవడం సంతోషకరమని స్పోర్ట్స్ క్లబ్ అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ కు చేరని రేషన్ బియ్యం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం దారిద్ర రేఖకు దిగువనున్న పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ దుకాణాల ద్వారా ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రవేశపెట్టింది శంకరపట్నం మండలంలోని 24 గ్రామాల్లో అధికారులు రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశారు, మండలంలోని మెజార్టీ ప్రజలు వ్యవసాయం ఉపాధి హామీ పథకాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు,ప్రతినెల ఉచిత రేషన్ బియ్యాన్ని అందుతుండగా ఫిబ్రవరి మాసంలో రేషన్ దుకాణాలకు రేషన్ బియ్యం చేరలేదు గోదాముల నుంచి రేషన్ బియ్యాన్ని సరపర చేసేందుకు డీలర్లు అక్కడికి వెళ్లి గోదాముల్లో తంబింగ్ వేయాల్సి ఉంది కానీ కొందరు రేషన్ డీలర్లు తమ్మింగ్ వెయ్యకపోవడంతో రేషన్ దుకాణాలకు రేషన్ బియ్యం చేరలేదు రేషన్ బియ్యం పై ఆధారపడిన వ్యవసాయ కూలీలు,ఉపాధి హామీ కూలీలు,రేషన్ బియ్యం అందకపోవడంతో ప్రవేట్ దుకాణాలలో రోజువారీగా బియ్యం కొనుగోలు చేసుకుంటున్నారు,ప్రభుత్వ అధికారులు స్పందించి రేషన్ బియ్యాన్ని సరఫరా చేయాలని పేద ప్రజలు కోరుచున్నారు.